

ఆంధ్రపత్రిక

THE LITTLE
LIFCO DICTIONARY
(English-English-Telugu)
• మూడవకూర్పు (మార్పులతో, ఎక్కువ పదంతో)
1955 డిసెంబరులో ముద్రింపబడినది.
• 680 పుటలు; అరిదైన కాగితము.
Price: Rs. 3-8-0; By Post: Rs. 4-8-0.
THE LITTLE FLOWER CO., MADRAS-17 OF M. DAMODARAM & CO., APPAR BLDGS., MADRAS-1 OF HIGGINBOTHAMS, RY. STALLS OF H. O. & BRANCHES OF VENKATRAMA & Co.

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 351 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 26-3-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

పడ్లు బియ్యం కొబ్బరికాయ కొబ్బరి చింతపండు చక్కెరపై పన్ను

కొత్తగూడెం వాత్తేరు, నంద్యాల పీలేరు రైలుమార్గాలు వేయించాలని కోర్కె

విశాఖలో విద్యుచ్ఛక్తి, ఉక్కు, పరికరాల ఫ్యాక్టరీలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన

కర్నూలు, మార్చి 24: "కొత్తగూడెంనుంచి వాత్తేరుకు ఒక రైలుమార్గం, నంద్యాలనుంచి పీలేరుకు మరొక రైలుమార్గం రెండవ పంచవర్ష ప్రణాళికలో వేయించమని కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం అభ్యర్థిస్తుంది. భారీ విద్యుచ్ఛక్తి పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీ, ఉక్కు-పోత ఫ్యాక్టరీని విశాఖపట్టణంలో నెలకొల్పమని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించుతాము" అని రాష్ట్రంలో అమలు జరిగే రెండవ పంచవర్ష ప్రణాళికను శాసనసభలో ప్రతిపాదించుతూ ప్రణాళికలశాఖమంత్రి శ్రీ కళా వెంకటరావు అన్నారు.

ముసాయిదా ప్రణాళికపై మూడు రోజుల చర్చ శాసనసభలో నేడు ప్రారంభమైంది. ప్రణాళికను చర్చించమని సభను కోరుతూ మంత్రి ఇట్లా అన్నారు. "మొదట రు 244 కోట్ల 43 లక్షలు ఖర్చుపనులను రెండవ పంచవర్ష ప్రణాళికలో జరిపించాలని ప్రణాళికల నిర్ణాయక సంఘానికి సూచించాం. ఆ తరువాత ప్రణాళికల నిర్ణాయక సంఘంతో ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు జరిపిన సమాలోచనల ఫలితంగా యీ పనులను రు 125 కోట్ల 10 లక్షలకు తగ్గించారు."

ఇదే తక్కువంటే ఇంకా తగ్గించారు

"రు 125 కోట్ల 10 లక్షలే చాలా తక్కువ అని అనుకొంటుంటే దేశం మొత్తంమీద జరిగే అభివృద్ధి పనులు, రాష్ట్ర ఆదాయం దృష్ట్యా యీ మొత్తాన్ని మళ్ళీ రు 116 కోట్ల 20 లక్షలకు తగ్గించారు."

దేశం మొత్తంమీద రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో అమలు జరిగే రు 2214 కోట్ల పనులలో మనకు నూటికి రు రు: 28 పనులను కేటాయించారన్న మాట. జనాభా ప్రాతిపదిక దృష్ట్యా చూస్తే మన రాష్ట్రానికి రు 126 కోట్లు కేటాయించవలసింది."

ఎక్కడినుంచి తెస్తారని అడిగారు

"పోయే అయిదు సంవత్సరాల్లో రు 120 కోట్లు అభివృద్ధి పనులను అమలు జరిపించడానికి రాష్ట్రంలో ఆదాయాభివృద్ధి మార్గాలేమిటి అన్న అనుమానాన్ని ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులతో సమాలోచనలు జరిపిన ప్రణాళికల నిర్ణాయక సంఘం ప్రతినిధులు వెలిబుచ్చారు. ఈ అనుమానాన్ని కొనగల ఆర్థిక స్థితికి మన మింకా రాలేదు. అందువల్ల ఆదాయం ఎక్కువైంది. ఇంకా ఎక్కువ పథకాలను అమలు జరపగలమని చెప్పగల పరిస్థితి ఏర్పడే వరకు యింకా ఎక్కువ పనులను కేటాయించమని వారిని అడగకుండా ఆగవలసివచ్చింది."

కొత్త పన్నులవల్ల రు. 110 లక్షల ఆదాయం

"ప్రభుత్వం ఈ యేడు ప్రతిపాదించిన కొత్త పన్నులవల్ల వచ్చే అయిదు సంవత్సరాల్లో రు. 110 లక్షల అదనపు ఆదాయం వస్తుందనుకుంటున్నాం. అయినా రు. 116 కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులను జరిపించుకోవాలంటే ఇంకా ఎక్కువ ఆదాయం సమకూర్చే మార్గాలను అన్వేషించక తప్పదు. ఇప్పుడు విధించవలసిన కొత్త పన్నులు అంటే — భూమి సిస్తును ప్రామాణికరించడం, కొన్ని వ్యవసాయోత్పత్తుల కొనుగోలుపై అమ్మకంపన్ను, అమ్మకం పన్ను చట్టం సవరణ, భూమి సిస్తుపై వేయదలచిన ఇతర ఏర్పాట్లవల్ల వచ్చే అయిదు సంవత్సరాల్లో రు. 8 కోట్ల 20 లక్షల అదనపు ఆదాయం వస్తుంది అనుకొంటున్నాం".

"గుజరాత్ ఖర్చును తగ్గించి ఆదాయాన్ని ఎక్కువ చేసుకొనడానికి వీలైన మార్గాలను అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రాల్లోను అన్వేషించేందుకై విశేషాధికారాల సంఘాన్ని

2 వ పేజీ 6 వ కాలం చూడుడు

కొనుగోళ్లపై ఒకే పర్యాయం విధింపు

రూ 15 లక్షల ఖర్చుతో ఉచిత మాధ్యమిక విద్య

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

కర్నూలు, మార్చి 25: వడ్లు, బియ్యం, కొబ్బరి కాయలు, కొబ్బరి, చింతపండు చక్కెరపై ఒకేసారి కొనుగోలు పన్ను విధించాలని ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించింది. దీనిమూలంగా దాదాపు రూ 35 లక్షలు వస్తుందని అంచనా.

పన్ను ఎంతెంత ఉండాలో తర్వాత నిర్ణయించుకుంటారు. ఇవాళ ఉదయం మంత్రివర్గం చేసిన నిర్ణయాలలో ఇదొకటి.

మూడవఫారంవరకూ కుల మత భేదంలేకుండా విద్యార్థులందరికీ ఉచిత విద్యాసౌకర్యంకూడా చేయాలని నిర్ణయించారు. దీనిమూలంగా రూ 12 లక్షలనుంచి 15 లక్షలదాకా ఖర్చు అవుతుంది. పన్ను రూపాయికి మూడు పైసలనుంచి 0-1-3 వరకూ ఉండవచ్చు.

వైద్యవృత్తిలోఉన్న వారి సందరినీ పట్టికలో చేర్చటానికి వీలుగా ఒక శాసనంచేయాలని నిశ్చయించారు. ఈ పట్టికలో అన్ని పద్ధతుల వైద్యులూ-హోమియోపతి, ప్రకృతి చికిత్స... ఉంటారు. ఔషధాలు తయారుచేసే వారి పట్టికకూడా తయారుచేస్తారు.

దేశీయవైద్యానికి, హోమియోపతికి, రెండు ప్రత్యేక సంఘాలను నెలకొల్పుతారు.

కొత్త కొనుగోలు పన్ను ద్వారా ఈసారికి రూ. 10 లక్షలకు మించి ఆదాయం రాకపోవచ్చు. ద్వితీయ ప్రణాళికాకాలంలో మొత్తం రూ. 145 లక్షలు వస్తులదని అంచనా వేసి, దానిని ప్రణాళికా కార్యక్రమాల నిర్ణయంలో లెక్కవేసుకున్నారు.

పూర్వప్రదేశ్ త్రైపాక్షిక చర్చలు జరిపే సంకల్పం

న్యూఢిల్లీ, మార్చి 24: బీహార్, బెంగాల్ ఏకీకరణకు సంబంధించిన అన్నిఅంశాలు, కేంద్రీయాంగశాఖ మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ తో మాట్లాడడానికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ వచ్చారు.

శ్రీ సెహరూ, శ్రీ అజాద్ లను కూడా శ్రీ రాయ్ సంప్రతిస్తారు. బీహార్ నాయకులతో కూడా విడిగా చర్చించి శ్రీ పంత్ త్రైపాక్షిక సమావేశం జరుపుతారు.

ఖమ్మం వల్లగొండ గదగ్ రైలుమార్గానికి ఆమోదం సాధ్యమని శ్రీ బూర్గుల నమ్మిక

తెలంగాణా కర్నాటకాల్లో చిన్న నీటివనర్లను తగ్గించి మరాట్వాడాపై ఎక్కువగా ప్రభుత్వ శ్రద్ధ

హైదరాబాదు, మార్చి 24: ద్వితీయ ప్రణాళికలో చేర్చవలసిందిగా మూడు క్రొత్త రైలుమార్గాలను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం సిఫార్సుచేసిందని, వాని వీటిలో వల్లగొండ, మాచెర్ల మీదుగా ఖమ్మంమెట్టునుంచి గదగ్‌కు రైలుమార్గం కర్నాటకం మాత్రమే బహుశా ఆమోదం లభించవచ్చుననీ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు నేడు శాసనసభలో తెలిపారు. ఈ మార్గం ప్రయోజనకరమని ప్రభుత్వం అభిప్రాయపడినట్లు చెప్పారు.

తరువాత ప్రతిపాదించిన పద్దులపై చర్చకు సమాధానమిస్తూ, మరాఠ్వాడాకు ద్వితీయ ప్రణాళికకాలంలో ఇతోధిక సౌకర్యాలు, కేటాయింపులు కలుగజేసేందుకు తీసుకోవలసిన చర్యలనురించి పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావు తెలిపారు.

"తెలంగాణా, కర్నాటక ప్రాంతాలకు నిర్దేశించిన మొత్తాలలో కొంత తగ్గించి మరాఠ్వాడాలో ముఖ్యంగా నాందేడు, పర్భణి జిల్లాలలో మధ్యరకం నీటివనరుల ప్రాజక్టులు ఏటేటి ప్రారంభించాలో పరిశీలిస్తున్నాం."

"మరాఠ్వాడాకు తాత్కాలికంగా రు 85 కోట్లు కేటాయించాలనడం అతిశయోక్తి. తదనుగుణంగా ప్రణాళికలో మార్పులు చేయడం సాధ్యంకాదు. ప్రణాళికలో ఎలాటి మార్పులూ చేయడానికి ప్రణాళికా సంఘం అంగీకరించదు (అందుకు సంబంధించినవారు అంగీకరిస్తేతప్ప.)"

కోత తీర్మానాలను నిరాకరించి సభవారు అభివృద్ధి, ప్రణాళికాశాఖల క్రింద ప్రతిపాదించిన రు 2 కోట్ల 45 లక్షల పద్దులను ఆమోదించారు.

ఏప్రిల్ 16 నాటికి మరాఠ్వాడాకు ఇతోధిక కేటాయింపుల విషయమై తుది నిర్ణయం జరుగగలదని ముఖ్యమంత్రి చెప్పారు. పెద్ద ప్రాజెక్టు పూర్తా ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళికలో చేర్చారనీ, చాలుగు చిన్న ప్రాజెక్టులపై పని ప్రారంభమయిందనీ అన్నారు. కరీలీలు దొరకనందున మరో మూడు ప్రాజెక్టుల పని ప్రారంభం కాలేదన్నారు. అయినా కంట్రాక్టర్లతో సంప్రతింపులు సాగుతున్నాయని చెప్పారు.

పర్భణీలోని వ్యవసాయ పాఠశాలను కళాశాలగా మార్చవలచినట్లు తెలియజేశారు.

మార్చి అచ్చి రాలేదు

తిరుక్కొచ్చికి

త్రిశేంద్రం, మార్చి 24: "మార్చి మాసం, చాలా ప్రమాదకరం" అని తిరుకొచ్చి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన శ్రీ పానంపిల్లి గోవింద మీనన్, ఒక హెచ్చరిక చేశారు.

తిరుకొచ్చి రాష్ట్రానికి మార్చిమాసం అచ్చిరాలేదు. 1949 నుంచి, యిప్పటి వరకు యీ రాష్ట్రంలో 'మార్చి' నెలల్లో అయిదు మంత్రి వర్గాలు మారాయి.

శ్రీ పానంపిల్లి మార్చి 26వ యింకా ఎక్కువ ప్రాధాన్యం యిచ్చారు. తిరువాన్కూర్‌లో 1948 సంవత్సరం యిదే రోజున ప్రజాప్రభుత్వం ఏర్పడ్డది. యీ సంవత్సరం అదే రోజున దానికి స్వస్తివాచకం చెప్పటం జరిగింది.

అమెరికాకు కృత్రిమ పౌరులు

హాంకాంగ్‌లో ఒక ముఠా పని

వాషింగ్టన్, మార్చి 24: హాంకాంగ్‌లోని ఒక ముఠా, అమెరికా పౌరస్వత్వ పత్రాలను, ప్రయాణానుమతి పత్రాలను చైనీయులకు దొంగచాటున అమ్మి, అటువంటివారు అక్రమంగా అమెరికాలో ప్రవేశించడానికి వీలుకలుగచేస్తున్నట్లు అమెరికా విదేశాంగశాఖ ఇవాళ నల్లడించింది. ఈవిధంగా అమెరికా వచ్చే బ్రిటీయులలో కమ్యూనిస్టు గూఢచారులుకూడా ఉంటేఉండవచ్చునని ఈప్రకటనలో సూచించారు.

హాంకాంగ్‌లోని అమెరికా కాన్సులేట్ కార్యాలయంలో మరో 16 మంది రహస్య పరిశోధకులను నియమించడానికి పార్లమెంజూరు చేయాలని కాంగ్రెసు ప్రత్యేక సంఘాన్ని విదేశాంగశాఖ కోరిన సందర్భంలో ఈ సంగతిబయట పెట్టారు.

హాంకాంగ్‌లోని ఆ 'ప్రో కర్ర ముఠా' అమెరికన్ పౌరస్వత్వపత్రాలను మూడువేల డాలర్ల చొప్పున అమ్ముతున్నదట. దీనికిముందు 500 బయానాగా తీసుకుని, ఆ యావ్యక్తులు అమెరికాలో ప్రవేశించిన తరువాత మిగతాది వసూలు చేస్తున్నారట.

అమెరికా సహాయాన్ని షరతులతో తీసుకోవడానికి తాతాకంపెనీ అయిష్టం

ప్రపంచ బ్యాంకునుంచి రూ 35 కోట్ల అప్పు ఇప్పించగలమని భారత ప్రభుత్వపు హామీ

బొంబాయి, మార్చి 24: తమదగ్గర అప్పు తీసుకొంటే సరుకు కూడా తమ దగ్గరే కొనాలని అమెరికా షరతుపెట్టినందువల్ల, తాతాకంపెనీ ఆ ఉద్దేశ్యం విరమించుకొని, తమకు కావలసిన రు 35 కోట్లూ ప్రపంచ బ్యాంకునుంచి అప్పుతీసుకోవాలని సంకల్పించారు. భారత ప్రభుత్వం ఈ అప్పునకు అవసరమైన పూచీకత్తు వ్రాసివ్వడానికి కూడా అంగీకరించారు.

ఈ ధనాన్ని, ఉక్కు ఉత్పత్తిని 1958 నాటికి రెట్టింపు చేయడానికి--అంటే 20 లక్షల టన్నులకు పెంచడానికి వినియోగిస్తారు. ఇందుకు అవసరమైన యంత్రాలను ఏ దేశంనుండి దిగుమతి చేసుకునేదీ ఇంకా తేలలేదు కాని బహుశా జర్మనీనుండే కొనడం జరుగవచ్చునని అనుకుంటున్నారు. వివిధ దేశాలు ఈ పేరాన్లై పంపిన టెండర్లు పరిశీలించినమీదట, అమెరికా, బ్రిటన్, జపాన్ మొదలైన దేశాలకన్న జర్మనీయే చవకగానూ, త్వరగానూ కూడా అందచేయగలదని తేలింది. అందువల్ల దేశంలో చాల భాగం జర్మనీకి ఇవ్వవచ్చు.

విద్యుత్పరికరాలు

అయితే, కొత్త కర్మాగారాలకు అవసరమైన విద్యుత్పరికరాలను మాత్రం అమెరికావద్ద కొనడమే లాభసాటి అని కంపెనీవారు భావిస్తున్నారు. అమెరికన్ పరికరాలు ఇప్పుడు పనిచేస్తున్న కర్మాగారాలలో వాడుతూ ఉన్నందువల్ల, కొత్తవాటిలో కూడా వాటినే అమర్చుతుంటే మార్చులకు మరమ్ములకూ సులువుగా ఉంటుందనీ, ఒక విధంగా ఇది అవసరమనీ, ఈ సంస్థ ప్రతినిధి అన్నారు. విస్తరణ కార్యక్రమం క్రింద నిర్మించబోయే మూడు కొత్త కర్మాగారాలలోనూ, అమెరికానుండి కొనే విద్యుత్పరికరాల ఖర్చు దాదాపు రు. 850 లక్షలు ఉండవచ్చని అంచనా.

మొత్తం ఖర్చు

అటు, మొత్తం ఈ ఉత్పత్తి అభివృద్ధి కార్యక్రమానికి రు. 65 నుండి 75 కోట్లవరకూ ఖర్చుకాగలదని అంచనా వేశారు. ఇపుడు ప్రపంచ బ్యాంకు నుండి తీసుకునే ఋణంపై నూటికి నాలుగురూపాయలు వడ్డీపుచ్చుకుంటారు. కొత్త కర్మాగారాలు ఉత్పత్తి ప్రారంభించిన తరువాత 15 సంవత్సరాలలో దీన్ని వాయిదాలపై తీర్చవచ్చు. ఈ ఋణం విషయం మాట్లాడి ఏర్పాటు చేసే నిమిత్తం తాతా సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ జె. డి. బోస్కి ఏప్రిల్‌లో అమెరికా వెడుతున్నారు.

కృష్ణాజిల్లాలో రెండవ పంట

తుంగభద్ర నీరు సప్లయి

కర్నూలు, మార్చి 25: కృష్ణా జిల్లాలో రెండవ పంటకు తుంగభద్ర నుంచి 8 వేల క్యూసెక్కుల నీరు వెంటనే సప్లయి చేయిస్తానని ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

నీరు పుష్కలంగా అందక పోవడంవల్ల కైకలూరు బందరు తాలూకాల్లో రెండవ పంట పరిపోరు ఎండిపోతున్నదని ఉప ముఖ్యమంత్రికి శాసనసభ్యుడు శ్రీ కమ్మిలి అప్పారావు వివరించారు. వెంటనే నీరు సప్లయి చేయించమని అభ్యర్థించారు. పోలరాజు కాలవ, బంటుమిల్లి కాలవల కింది పొలాలు ఎండిపోతున్నవనికూడా శ్రీ అప్పారావు వివరించగా ఉప ముఖ్యమంత్రి సైవిధంగా వాగ్దానం చేశారట.

రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 25: రాజ్యసభ ఏప్రిల్ 23 వ సమావేశం కావాలని రాష్ట్రపతి ఆదేశించారు. ఇప్పటికే వేసిన కార్యక్రమం ప్రకారం ఈ సమావేశం మే 31 వరకు సాగుతుంది.

పదులూరు విద్యార్థుల దౌర్జన్యం

[illegible] పరీక్షల్లో కాపీ [illegible]

[illegible]మనివ్వని ఉపాధ్యాయులపై

బొంబాయి మద్రాసు ఎక్స్‌ప్రెస్‌పై దాడి: ప్రొద్దుటూరులో గూడా దుశ్చర్యలు

కడప, మార్చి 23: కొంతమంది విద్యార్థులు బొంబాయి-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో నందలూరు స్టేషనులో ఎక్కి అదే రైలులో ప్రయాణం చేస్తున్న కొందరు ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేశారని జిల్లా విద్యాశాఖాధికారికి వార్త వచ్చింది.

[illegible] అగడం చేసిన వారిలో [illegible]మంది నందలూరు బోర్డుఉన్నత పాఠశాల విద్యార్థులని తెలియవస్తున్నది. [illegible] పబ్లిక్ పరీక్షలలో [illegible] పరీక్షల చివాయ పర్యవేక్షణాధికారులు కాపీ కొట్టనివ్వలేదన్న [illegible]ల్ల ఇటువంటి అల్లరి చేశారట.

రైలుపై దాడి

వీరందరు నందలూరు స్టేషనులో రైలెక్కి రాళ్ళు, చెప్పులతో, అదే రైలులో ప్రయాణంచేస్తున్న ఉపాధ్యాయులపైకి దాడి వెళ్ళారు. చెయ్యూర్ వంతెనను రైలు దాటిన తరువాత గుండ్లూరుగ్రామ సమీపంలో గోలగులుబాగి రైలును ఆపారట. ఆ తరువాత విద్యార్థులు మూక ఉమ్మడిగా ఉపాధ్యాయులున్న రైలుపెట్టెలోకి వచ్చి ముగ్గురు ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేశారు. మరికొందరు విద్యార్థులు బయటినుంచి రైలుపెట్టెలోకి రాళ్ళు రువ్వారు.

పోలీసుల్ని చూసి పారిపోయారు

రైలు పెట్టెకిటికీ అద్దాలు పొడ్డయినవి. కొంతమంది ప్రయాణీకులకుకూడా దెబ్బలు తగిలినవి. రైల్వేశాఖ పోలీసులు వచ్చేటప్పటికి విద్యార్థులందరు పారిపోయినారట. ఆ తరువాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. రైలు మామూలు ప్రయాణం సాగించారు. ఈ విధంగా విద్యార్థుల నిర్హేతుక కోపతాపాలకు గురైన ఉపాధ్యాయులు ముగ్గురు అదే రైలులో చేరుగా కోడిపంటకు వెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారికి కూడా ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు. వివరాలు తెలియజేయమని జిల్లా విద్యాశాఖాధికారి తన ఉద్యోగులను ఆదేశించారు. త్వరలో జయసహకూడా నందలూరు వెళ్ళి స్వయంగా ఈ సంఘటనను విచారిస్తారు.

ప్రొద్దుటూరులో

ఇదొక్కటేకాదు ఈ జిల్లాలో మరి ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు జరిగిన అని అడగ్గా ప్రొద్దుటూరులో ఒక ఉపాధ్యాయునిపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి చెప్పారు. అక్కడ విద్యార్థులు కొన్ని అక్రమాలుచేశారని అధికారులకు నివేదించామని చెప్పారు. పెయ్యంపల్లి ఉన్నత పాఠశాలలో కూడా పర్యవేక్షణాధికారులలో ఒకరిపై దౌర్జన్యం జరిగిందట. చాలా కేంద్రాలలో పోలీసుల కాపలాతో పరీక్షలు జరిగినవని కూడా జిల్లా విద్యాశాఖాధికారి వివరించారు

హైదరాబాదు ఆస్తిఅప్పులు

విభజనకు ఉపకార్యదర్శి

హైదరాబాదు, మార్చి 24: హైదరాబాదు విభజన దృష్ట్యా ఆస్తుల పంపిణీ వివాదాల నేపథ్యంలో ఉపకార్యదర్శి పదవిని మంజూరు చేసినట్లు శ్రీ గోపాలరావ్ ఎక్బోటే శాసనసభకు వెల్లడించారు.

ఉస్మానియా సిక్కాకు మరికొన్ని నెలలు

హైదరాబాదు [illegible]ని భారతీయ కరెన్సీ విలువకు [illegible]కునే వ్యవధి మరో 6 నెలల పాటు [illegible]ంటే ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు [illegible] వరకు పొడిగించాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

హైదరాబాదు స్టేట్ [illegible]ంకు, ఖజానాలు, సబ్ ట్రెజరీలు, [illegible]టివద్ద మార్చుకోవచ్చని ఆర్థికశాఖ [illegible]టించింది.

Calicloth
కేలికోత్ క్యాలికో మిల్స్ వస్త్రములు
SHILPI CA 321 Tel.

ఆంధ్రపత్రిక
ఉగాది సంచిక
ఆర్థిక, రాజకీయ, సాహిత్యవిషయాలపై ప్రముఖుల ప్రత్యేక వ్యాసాలతో
ఉత్తమాంధ్ర రచయితల
కథానికలు, నాటికలు, సాహిత్య విమర్శలతో
ప్రముఖ ఆంధ్ర చిత్రకారుల
త్రివర్ణచిత్రాలు, రేఖాచిత్రాలతో
తెలుగు ఉగాదినాటికే పాఠకులకు అందుతుంది.
వెల రు. 2-0-0, పోస్టుఖర్చులతో రు. 2-14-0
ఆంధ్రపత్రిక న్యూస్ ఏజెంట్లందరి దగ్గర లభ్యమవుతుంది.
నేడే మీ ప్రతిని రిజర్వు చేసుకోండి.
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు - 1.

హెూలీ శలవు 27 న

మద్రాసు, మార్చి 24: 'హోలీ' పండగ సందర్భంలో తంతి తపాలా కార్యాలయాలు యీ నెల 27 వ తారీకు మంగళవారం, సెలవు దినంగా పాటించాలని, లోగడ ప్రకటించినట్లు 26 న కాదనీ, తంతి తపాలాశాఖల డైరెక్టర్ జనరల్ ఒక ప్రకటన చేశారు.

లండన్, మార్చి 24: సర్ ఎడ్మండ్ హైలర్ విట్టాకర్ నేడు పరమపదించారు. ఈయన ప్రఖ్యాతిగణితి శాస్త్రవేత్త. వయస్సు 82 సంవత్సరాలు.

పుష్టి నిచ్చే ఔషధం యెవరికి కావాలి? ఆరోగ్యముకలిగి, ఎల్లప్పుడు ఉల్లాసంగా ఉండాలని నిర్ణయించుకున్న వారికి

కాయిలాపడి తేరుకుంటూ, పూర్ణారోగ్యం, బలము, శక్తిసంపూర్ణంగా పొందలేనివారికి

మానవ శరీరం యంత్రంవంటిది

యంత్రము సరిగా పనిచేయుటకు ఆవిరి, వేడి, చమురు అవశ్యం కావాలి. అదే మాదిరిగా, శరీరారోగ్యానికి వాతి, పిత్త, కఫములుఅవసరం. సమపాళ్లలో అవన్నీ ఉండటమే జీవితం ఇవి సరిగా లేకుండుటయే క్రమ విరుద్ధం - రోగము. వీని తిరువాతిఫలితాలు వ్యస్తము, రోగము- ఎవరు ఊహించగలరు?

నవరత్న కల్ప

వజ్రములు, మాణిక్యములు, ముత్యములు, పగడములు, పచ్చలు, గోమేధికములు, నీలములు, నీలమణులు, వగైరా తొమ్మిది విలువ గల రాళ్లు కలసినది.

అన్ని విధములైన జబ్బులకు ఉపయోగపడునది. పుష్టి నిచ్చులలో సాటిలేనిది.

ఆదర్శమైన ఔషధము.

చెదిరిన ఆరోగ్యాన్ని చక్కవడుచుటకు కోల్పోయిన జవసత్తువలను తిరిగిపొందుటకు



మరియు యౌవనాన్ని తిరిగి పొందుటకు కనుగొన్నవారు: కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ ఉచిత విజ్ఞప్తిదారుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY Jullundur City (India) Tel- "Navratna"

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

కాజీపల్లి ట్రాన్సిషిప్ షెడ్ వద్ద, బాన్స, ఖనిజలోహాలు, సాధారణ గుడ్సు తోపాటు గుడ్సు దింపుట, ఎక్కించుట, ట్రాన్సిషిప్‌మెంట్ పనులు 1 జూన్ 1956 నుండి 31 మే 1959 వరకూ మూడేళ్లపాటు జరుపుటకు సీల్డు టెండరులు రీజినల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, రాయపురం, మద్రాసు-18 కు 21-4-56 శనివారం మ 12 గంటలలోగా, లేక ఆ తేదీలోగా తీసుకొనెదరు. వారుగానీ, వారి ప్రతినిధిగానీ వారి ఆఫీసువద్ద 24-4-56 మంగళవారం, నాడు టెండరులను తెరిచెదరు.

టెండరు డిపాజిట్ రు 5,000 లు రీజినల్ అక్కౌంట్స్ ఆఫీసర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 కి, లేక రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఏ బ్రాంచిలోనైనా చెల్లించి పొందిన క్యాషరీదును, నిర్ణయించిన ఫారములో రాబడి పన్ను చెల్లించిన సర్టిఫికెట్‌ను, టెండరుదారు స్వాధీనంలో తగినంతగా మూలీలు గలరని తెలియపర్చే తృప్తికరమైన సాక్ష్యాన్ని ప్రతి టెండరుకు జతపరిచి పంపాలి. 20-4-1956 శుక్రవారం, మ. 12 గంటలు తర్వాత రీజినల్ అక్కౌంట్స్ ఆఫీసర్, దక్షిణ రైల్వే, మద్రాసు, వారు టెండరు డిపాజిట్‌ను తీసుకొనరు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్రాంచీలోనైనా ఈ తేదీ తర్వాత చెల్లించిన డిపాజిట్లను రైల్వే అడ్మిన్ స్ట్రేషన్ అంగీకరించదు.

పెట్టుకు రు రూలు చెల్లించిన, రీజినల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, రాయపురం, మద్రాసు-13 నుండి టెండరు ఫారాలు, సాధారణ కంట్రాక్టు షరతులు పొందగలరు.

రీజినల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు

భావే-జయప్రకాశ్ చర్చలు

కొత్తరాష్ట్రాలు: ప్రజాళిక

ఆదోని, మార్చి 24: శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శంకర్‌రావ్ దేవ్ నేడు ఇక్కడ ఆచార్య వినోబాభావేను కలుసుకుని రెండుగంటలపైగా రహస్య సమాలోచనలు జరిపారు.

సమాలోచనల తరువాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, రెండవ పంచవర్ష ప్రణాళిక ఈ సమాలోచనలలో వచ్చినవని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

శ్రీ నెహ్రూతో జరిపిన సమాలోచనలను ఆచార్య వినోబాజీకి ఎరుకపరచారా అని అడిగగా "లేదు. అదంతా పాతకథ" అన్నారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్.

మొత్తంమీద బొంబాయినగరం భవిష్యత్తుపై ఇక్కడ సమాలోచనలు జరిగినట్టు తెలుస్తున్నది.

నగరంలో ఎక్కువమందిఉన్న గుజరాతీ అల్పసంఖ్యాకుల అంగీకారంతో మహారాష్ట్రులే బొంబాయి నగరాన్ని సంపాదించుకోవాలని ఆచార్య వినోబాజీ అభిప్రాయంగదా మీరేం చెబుతారని అడిగగా "ప్రస్తుతాని కేమీ చెప్పను" అన్నారు శ్రీ శంకర్‌రావ్ దేవ్. మొదటయీ ఉభయవర్గాలమధ్య సద్భావం నెలకొనాలని ఆశిస్తున్నామన్నారు. మరి ఆ సద్భావాన్ని ఎట్లా నెలకొల్పుదామనుకొంటున్నారని ప్రశ్నించితే "మానవాద్వారా" అన్నారు శ్రీ శంకర్‌రావ్ దేవ్. ఈ సమస్యపై మౌనం విడిచి అభిప్రాయం చెప్పే సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనన్నారు.

ఇక్కడ జరిగిన సమాలోచనలసంగతి చెప్పడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నిరాకరించారు. ఈ సమాలోచనలుకూడా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వ్యవహారంపైనే జరిగినవని గట్టిగా తెలుస్తున్నది.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సబకృష్ణ చౌదరికూడా ఆచార్యభావేను నేడు కలుసుకొని మాట్లాడారు.

శ్రీ వినోబాభావే పాదయాత్ర

ఆదోని, మార్చి 21: ఆచార్య వినోబాభావే యీ క్రింద తెల్పిన విధంగా పర్యటిస్తారని శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి ప్రకటిస్తున్నారు.

అనంతపురం జిల్లా గుంతకల్లుకు ఈ 29 న, ఉరవకొండకు ఏప్రిల్ 1 న, అనంతపురానికి 6 న వస్తారు. 11 వ తేదీన తాడిపత్రి సందర్శిస్తారు.

కడపజిల్లా దత్తాపురంలో 13 న ప్రవేశిస్తారు. జమ్మలమడుగు ప్రొద్దుటూరు గ్రామాలను 16, 18 తేదీలలో ఆనందాశ్రమం 20 వ తేదీన సందర్శిస్తారు. 23 న కడప చేరుకుంటారు. రాజంపేట, పుల్లంపేట, 28, 29 తేదీలలో సందర్శిస్తారు.

చిత్తూరు జిల్లా భూమందూరులో మే 5 న ప్రవేశిస్తారు. 8, 9 తేదీలలో పుత్తూరు, నగరి, సందర్శిస్తారు. 13 న తమిళనాడులో ప్రవేశిస్తారు.

కర్నూలుజిల్లాలో లభించిన దానపత్రాలు

ఆదోని, మార్చి 21: కర్నూలు జిల్లాలో వినోబాజీకి లభించినదానపత్ర వివరములను శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి తెలిపారు.

కర్నూలుపట్టణంలో 1116 దాన పత్రములు, (ఒక్కగ్రామం దానంగా లభించింది.) పెదపాడులో 58, నాగలాపురంలో 116, లద్దగిరిలో 158, కోడుమూరులో 60, పులకుర్తిలో 60, 116 సంపత్తిదానములు, 116 క్రమదానములు, పెద్దకురివీడులో 60 దానపత్రములు, 100 సంపత్తిదానములు, ఎమ్మిగనూరులో 60 దానపత్రములు, 8 చేలు సంపత్తిదానములు, పెద్దకడుబూరులో 40 దానపత్రాలు, 80 ఎకరములు, కప్పటిలో 30 దానపత్రాలు లభించాయి. రెడ్డి శివారెడ్డి, రెడ్డి వరిశారెడ్డి గారలు వారిభూమిలో 1/6 వంతు దాన మిచ్చారు.

దేశాభివృద్ధి కృషి ప్రథమ కర్తవ్యం

వింధ్యప్రదేశ్ గవర్నర్ హితవు

తికంఘర్, మార్చి 23: దేశ ఐక్యతను పటిష్టంచేయడం భారతీయుల ప్రథమ కర్తవ్యమని ఇక్కడ నిన్న జరిగిన సభలో వింధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ మొసలికంటి తిరుమలరావు అన్నారు.

శ్రీ తిరుమలరావు ఇంకా ఇట్లా చెప్పారు: "స్వరాజ్యం వచ్చింది. కనుక ప్రజలే పరిపాలకులయినారు. కనుక సమైక్యమై ఎప్పటికప్పుడు పరిస్థితులను అజమాయిషీ చేసుకొనడం ప్రజల కర్తవ్యం. ప్రజల స్థితిగతులను బాగుచేసేందుకే జాతీయ వికాస కార్యక్రమాలను, సమాజవికాస కార్యక్రమాలను అమలుజరుపుతున్నారు. త్వరితగతిన అభివృద్ధిని సాధించే కృషిలో ప్రజలు సహకరించాలి. లూటీలు, దోపిడీలుచేసే ముఠాలను హతమార్చాలని ప్రభుత్వం కృతనిశ్చయులైనారు."

"గ్రామస్థులుకూడా ఇంకాకొంచెం ధైర్యంగా ఇటువంటి నూకలను ఎదుర్కొనాలి. గ్రామరక్షణ దళాలను ఏర్పాటు చెయ్యండి. జీవితాలే న్యాయచట్టం ఉన్నది. దోపిడీలు, లూటీలు చేసే ముఠాలు ప్రజలశత్రువులు. ప్రజలకు వారు లొంగిపోక తప్పరు."

పురపాలకసంఘం అధ్యక్షుడు లెఫ్టినెంట్ గవర్నరుకు సన్మానపత్రం సమర్పించారు. వ్యవసాయ పారిశ్రామిక వస్తు ప్రదర్శనను శ్రీ తిరుమలరావు చూచారు. ప్రాంతీయాభివృద్ధి పనులకు రు. 16 వేల విరాళం వసూలయింది.

ఇండోనీషియా మంత్రివర్గం

అలీశాస్త్రోమిజోజో నాయకత్వం

జకర్తా, మార్చి 24: ఇండోనీషియాలో శ్రీ అలీశాస్త్రోమిజోజో మంత్రివర్గం నేడు ప్రమాణం స్వీకరించింది. కొత్త పార్లమెంటు సభ్యులుగూడా ప్రమాణాలు స్వీకరించారు. మర్దేకా భవనంలో అధ్యక్షుడు శ్రీ సోకార్నో, విరిచేత ఈ ప్రమాణాలు చేయించారు.

ఇండోనీషియా చరిత్రలో సంపూర్ణంగా ఎన్నికైన పార్లమెంటు సమావేశం కావడం ఇదే మొదలు. సమావేశం సోమవారంనాడు జరుగుతుంది. పాత పార్లమెంటు నిన్న ఆఖరు సారిగా సమావేశమైంది.

భారతీయ రాయబారులు

తగుప్రచారంచేయాలని హితవు

న్యూఢిల్లీ, మార్చి 24: ఆసియా, ఆఫ్రికా, దేశాలలోని భారతి రాయబారులు సమావేశాన్ని శ్రీ నెహ్రూ, ప్రారంభిస్తూ ఆ యాదేశాలలో భారతదేశ శాంతి విధానాన్ని విశదీకరణను వివరించి చెప్పవలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ పరిస్థితులను, ముఖ్యంగా, ఆసియా, ఆఫ్రికాలలోని ఉద్యమాలను శ్రీ నెహ్రూ, సమీక్షించారు. పశ్చిమ ఆసియాను ప్రస్తావిస్తూ, మనిలా, బాగ్దాద్, కూటాలనుగురించి తెలిపారట.

పంచాయతీ ఎన్నికల నిర్వహణాధికారాలు

కర్నూలు, మార్చి 24: స్థానిక పరిపాలనా శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో పాటు అడిషనల్ జిల్లా పంచాయతీ అధికారులతో సహా జిల్లా పంచాయతీ అధికారులందరికి పంచాయతీలకు ఎన్నికలు జరిపించే అధికారాలను ప్రభుత్వం ఇచ్చారు.

ఆయా ప్రాంతాలలో మామూలుగా జరిగే ఎన్నిక, లేక ఎన్నికలను, రద్దయిన పంచాయతీల ఎన్నికలను, కొత్తగా ఏర్పాటయ్యే పంచాయతీల ఎన్నికలను ఈ అధికారులు జరిపించవచ్చు.

పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించే అధికారం స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు, జిల్లా పంచాయతీ అధికారులకు పంచాయతీల చట్టం ప్రకారం ప్రభుత్వ మిచ్చారు.

కాంబోడియా వియత్నాం ఎల్లల మధ్యాత

సాంపెన్, మార్చి 24: కాంబోడియా, దక్షిణ వియత్నాంల మధ్య సరిహద్దులను సోమవారం నుంచి మూసివేయ బోతున్నట్లు కాంబోడియా ప్రభుత్వం ప్రకటించింది.

దక్షిణ వియత్నాం అమెరికా అండతో కాంబోడియా మీద ఆర్థిక ఆంక్షలను విధిస్తున్నది. అందువల్ల కాంబోడియా ప్రభుత్వం ఈ పని చేస్తున్నది.

న్యూఢిల్లీ, మార్చి 24: గాంధీవాదంపై శాస్త్రీయ పరిశోధనలు సాగించడానికి ఢిల్లీ గాంధీ విచార పరిషత్తు వేసంగి పాఠశాలను నడిపడానికి పూనుకుంటున్నారు.

బెజవాడకు పుష్కలంగా మంచినీరు

రోజుకు 35 లక్షల గ్యాలన్లు: శ్రీ గణపతిరావు వివరణ

విజయవాడ, మార్చి 22: "విజయవాడ నీటి సరఫరా రోజుకు 35 లక్షల గాలన్లకు పెరిగింది. ఇంతకుముందు, రోజుకు 17 లక్షల గాలన్లు మాత్రం లభిస్తుండేది." అని విజయవాడ పురపాలకసంఘం అధ్యక్షులు శ్రీ పోతిన గణపతిరావు పాత్రుడు తెలియజేశారు.

విజయవాడలో మంచినీటి పరిస్థితి అభివృద్ధిచెంది రోజుకు 35 లక్షల గాలన్లు సరఫరా చేయగలుగుతున్నందుకు ఆనందంప్రకటిస్తూ శ్రీ పాత్రుడు ఇలా అన్నారు: గవర్నరుపేట, గాంధీనగరంలో రెండు ప్రత్యేక సరఫరా కేంద్రాలను (సర్వీసు రిజర్వాయర్లు) వెంటనే నిర్మించవలసిందిగా రాష్ట్ర చీఫ్ ఇంజనీరును కోరాము. ఈవిధంగా యిది పనిచేయటం ఆరంభిమైనప్పటి నుంచే ఆ రెండుప్రాంతాలలో 24 గంటలూ మంచినీరు సరఫరా కాగలదు. మేడలమీదఉండే జనభాకుకూడా నీరు లభిస్తుంది. చీఫ్ ఇంజనీరు యీపథకం నిర్మాణము అమలు జరపటానికి మాట ఇచ్చారు.

విజయవాడ పురపాలకసంఘం కృష్ణానది ఎడమవైపు కట్టమీదవున్న ప్రధాన నీటివనరులనుంచి రోజుకు సుమారు 20 లక్షల గాలన్ల మంచినీటిని పట్టణానికి సరఫరాచేస్తుంది. ఈ నీటివనర్లను ఆనకట్టకు సరిగా పైభాగంలోనిర్మించారు. వీటిలో రెండు జంటబావుల వరుసలు, నాలుగు పడమోతిబావులు (ఇన్‌ఫిల్ట్రేషన్) ఆరంగుళాల గొట్టపుబావి ఒకటి వున్నాయి. విజయవాడ అవిభక్త మద్రాసురాష్ట్రంలో వున్న కాలంలో యీ బావుల్లో వచ్చే నీరు క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పటి మద్రాసు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకటాచారి, శానిటరీ ఇంజనీరు శ్రీ యస్. రాజగోపాలం యీ జలమూలా ధారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రస్తుత ఉత్పత్తిస్థానంనుంచి ఎక్కువ నీరు లభించే మార్గం లేదనీ, దీనికి ప్రత్యామ్నాయంగా కృష్ణలంకలో నూతనంగా మరో ప్రధాన నీటివనర్ల కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని ఉమ్మడి మద్రాసు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఆ ప్రభుత్వంలో కృష్ణలంక పథకానికి రు 75లక్షలు రూపాయలుమంజూరుచేసి, ప్రథమ దశలో 5.6 లక్షులతో ముందు ఒక ప్రణాళికను ఆమోదించింది. పరికరాలతోపాటు, పెట్టుబడికి గూడా భారత ఏర్పాటుతో యీ పథకం యిప్పటికి యింకా అమలు జరగలేదు. ఇంతలో గత వేసవిలో ఈ మంచినీరు రోజుకు 17 లక్షల గాలన్లకు తగ్గిపోవటంతో, పట్టణానికి నీటి కొరత ఏర్పడింది. దీన్ని తప్పించడానికి, మంచి నీళ్ళలో వారిన వాయువును ప్రసారం చేసి, ఆ పథంగా నీటిని పట్టణంలో సరఫరాచేయాలని ఒక సూచనజరిగింది.

ఈ వేసవిలోగూడా మళ్ళీ అలాంటి పరిస్థితులే సంభవిస్తాయని భయపడ్డాం. నేను గత సంవత్సరం ఆగస్టు 6 వ తారీకున పురపాలకసంఘ అధ్యక్షుడ పదవిలో ప్రవేశించాను. వెంటనే మునిసిపల్ ఇంజనీరు సహాయ సహకారులతో, విజయవాడ పౌరులందరికీ, కులమతవార్లు విచక్షణ పాటించకుండా మంచినీటి ఉత్పత్తిని అభివృద్ధి చేయటానికి కృషి సాగించాను. పురపాలకసంఘం ఆమోదించిన ఒక తీర్మానం ప్రకారం, ప్రభుత్వ ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకటరావు, చీఫ్ ఇంజనీరు శ్రీ కేశవతారం, చీఫ్ శానిటరీ ఇంజనీరు శ్రీ కోయిల్‌పిళ్లైగార్లను యీ విషయమై పరిశీలన జరిపి పట్టణ మంచినీటి సరఫరాను అభివృద్ధి పరచవలసిందిగా కోరాను. ఆ విధంగా వారు విజయవాడ ప్రధాన నీటివనర్లనుచూసి, వీటి పరిశీలనకు నీటిసరఫరా అభివృద్ధికి వెంటనే ఉత్తరువులు చేశారు.

ఆంధ్ర చీఫ్ ఇంజనీర్, శ్రీ కేశవతారం మార్గదర్శకత్వంకింద వారి ఆదేశాల ప్రకారం, విజయవాడ మునిసిపల్ ఇంజనీర్, శ్రీ ఆర్. ఆర్. తిమ్మాజీరావు, ఎగ్జిక్యుటివు ఇంజనీరు శ్రీ కొత్తసుబ్బారావు దీనికి పూనుకొని, అదేనీటి వనర్ల నుంచి ఉత్పత్తిని పెంచటానికి పరిశోధనలు సాగించారు. మూడు మాసాల్లో పనికి రాని అదే పాత వనర్లనుంచి రోజుకు 35 లక్షల గాలన్ల మంచి నీరు ఉత్పత్తి అయేటట్లు వీ రుభయులూ సాధించగలిగారు. దీంతో విజయవాడలో మంచినీటి సరఫరా సమస్య తీరిపోయింది. ఈ ఇంజనీర్లు యిద్దరూ పడమోత బావులనుంచి, రెండు గొట్టపు బావులనూ వేయించారు. ఈ గొట్టపు బావులను పడమోత బావుల్లో దిగగొట్టారు. కుళాయిలను, నాలుగో పడమోత బావిలో కొట్టిన గొట్టపు బావితో సరాసరి కలిపేశారు. ఈ నాలుగో పడమోత బావిని యిదివరలో ఎందుకూ పనికిరానిదానిక్రింద జమ కట్టారు. దీన్ని యిప్పుడు ఉపయోగంలోకి తీసుకువచ్చి, యీ గొట్టపుబావిలో నుంచి గూడా నీటిని తోడుతున్నారు. ఈ విధంగా ప్రత్యేకతి ముద్రాసు ఇంజనీర్లు శ్రీయుతులు వి. ఆర్. వెంకటాచారి, యస్. రాజగోపాల్, ఎందుకూ పనికిరాదని తోసేసిన ఆ పాత వనరు నుంచే యిప్పుడు ఈ యిద్దరు ఇంజనీర్లు రోజుకు 35 లక్షల గాలన్ల నీరు లభించేటట్లు చేయగలిగారు. ఇంతేగాకుండా నీరు ఒక కొత్తదానిని గానీ ఒక కొత్త పంపునుగానీ ఏర్పాటు చేయకుండా ఇప్పుడువున్న పంపులూ, బావులను మాత్రం ఉపయోగించి, మామూలు కూలీల సహాయంతో ఇంత గొప్ప ఫలితాలను సాధించగలిగారు. ఖర్చు గూడా 10 వేల రూపాయల కంటే ఎక్కువ కాలేదు.

ప్రస్తుతం విజయవాడలో మంచినీటి సరఫరా పరిస్థితి అభివృద్ధి పొందిందని చెప్పటానికి నాకు చాలా సంతోషముగా ఉన్నది. ఇప్పుడు రోజుకు 35 లక్షల గాలన్ల మంచినీటిని మనం సరఫరా చేస్తున్నాం. గవర్నర్ పేట, గాంధీనగరంలో రెండు సరఫరా కేంద్రాలను (సర్వీస్ రిజర్వాయర్) వెంటనే నిర్మించవలసిందిగా, చీఫ్ ఇంజనీర్‌ను కోరాను. ఇవి యేర్పాటు కాగానే ఆ ప్రాంతాల్లో మేడలమీద ఉంటున్న వారికి గూడా 24 గంటలూ మంచినీరు అందుతుంది. ఈవిధంగా చేయటానికి వారు వాగ్దానం చేశారు.

'ఆర్థిక సంగ్రామం' మానుకోవాలి

ప్రెంచి విదేశాంగమంత్రి ప్రతిపాదన

పారిస్, మార్చి 24: వెనకబడ్డ దేశాలను బాగు చేయడంలో పశ్చిమ దేశాలూ, సోవియట్ రష్యా చేతులు కలిపి పని చేయడం అవసరమని ఫ్రాన్సు విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ పినే ప్రతిపాదించారు.

వెనకబడ్డ దేశాలకు సహాయం జరగాలంటే, ఆర్థిక రంగంలో ప్రాచ్యపశ్చిమ దేశాలు సహకరించి పనిచేయవలసిందే నని ఆయన అన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా 'ఆర్థిక సంగ్రామాన్ని' సాధ్యమైనంతవరకూ నివారించడానికి ప్రయత్నించాలని శ్రీ పినే చెప్పారు.

అమెరికాలో కొత్త మారణాస్త్రం

అన్నింటికన్నా మేటి

ఫోర్ట్‌మీడ్ (మేరిలాండ్) మార్చి 24: అమెరికా ఇవాళ సరికొత్తి తరహా ఆయుధాన్ని ప్రదర్శించింది. దీని పేరు 'మిసిల్ మాస్టర్' శత్రువులు పంపే 'గైడెడ్ మిసైల్స్'ను (స్వయం బోదిత అస్త్రాలను) విమానాలనూ ఇది పసిగట్టి, క్షణాలమీద 'విస్ఫోట్'ను పంపి దాన్ని ధ్వంసం చేస్తుందట. రాడార్ సహాయంతోనే దీన్ని పడిపోస్తారు.

"వచ్చి పడుతున్న స్వయంబోధి తాస్త్రం ఎక్కడ ఉందో పసిగట్టడం ఒక ఎత్తు. దానికి ఎదురు వెళ్ళి, అటకాయించి ధ్వంసం చేయడం వేరేపని. ఈ రెండిటికీ కలిపి తొలిసారిగా ఈ కొత్త అస్త్రాన్ని తయారుచేశారు. ఇది, శత్రువిమానం రెండు వందల మైళ్ళ దూరాన ఉండగానే దాని ఆచూకీ కనుక్కుంటుందట. క్షణంలోతరువాయి ఏర్పాట్లు చేసి, విపరీతమైన, వేగంతో స్వయంబోధితాస్త్రాన్ని దానికి ఎదురు పంపుతుంది." అని అమెరికా సైనిక శాఖ ప్రతినిధి ఒకరు వివరించారు.

సిరియాలో ఫ్రెంచి వ్యతిరేక ప్రదర్శనలు

డమాస్కస్, మార్చి 24: అల్జీరియాలో ఫ్రాన్సు అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను నిరసిస్తూ స్థానిక విద్యార్థులు పదివేలమంది ఇవాళ ప్రదర్శనలు జరిపారు. ఫ్రాన్సును ఆర్థికంగానూ, రాజకీయంగానూ కూడా బహిష్కరించాలని, అరబ్ రాజ్యాలలోని ఫ్రెంచి విద్యాసంస్థలన్నిటినీ మూసివేయించాలనీ నినాదాలు చేశారు. రాజధానిలోనే దేశవ్యాప్తంగా అనేక పట్టణాలలో ఈ నిరసన ప్రదర్శనలు జరిగాయి.

ట్యూనిస్, మార్చి 25: ట్యూనీషియాలో పవిత్రస్థలమైన కైరెవాన్‌లో నివేశన స్థలం కొనుక్కోవాలని ఆగాఖాన్ ఆలోచిస్తున్నారు. ఈ విషయాన్ని ట్యునిషియా ప్రధానమంత్రి తిలోర్ చీఫ్ అమర్ వెల్లడిచేశారు.

కొత్త రైలుమార్గాలు: ఆంధ్ర కోర్కె

1 వ పేజి 3 వ కాలంతరువాయి

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేయవలసిన పథకాలు ఈ సంఘం చేసే సూచనలు మనకు కూడా బాగా ఉపయోగపడగలవనుకొంటున్నాం."

"రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఖర్చు చేయవలసిన మొత్తం రు 116 కోట్లు 20 లక్షలకుగాను మొదటి సంవత్సరం పనులకు రు 19 కోట్లు 55 లక్షలు మాత్రమే వచ్చిందని తెలిసినాం."

పరిశ్రమల్లో వెనుకపడ్డాం

"పరిశ్రమలు ఇంకా చాలా అభివృద్ధి చెందవలసిన ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అమలు జరపదలచిన పెద్ద పరిశ్రమలు, రేణిగుంటా, రాకపోకల సౌకర్యాల అభివృద్ధి పథకాలలో తగినంత ప్రాతినిధ్యం లభించక పోవడం దురదృష్టం. ఈ అసమతౌల్యాన్ని సరిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది."

గోదావరిలోయలో బొగ్గుగనులు

"భారీ విద్యుచ్ఛక్తి పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీ, ఉక్కుపోత ఫ్యాక్టరీలను విశాఖపట్టణంలో ఏర్పాటు చేయించమని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తాం. గోదావరి లోయలో బొగ్గుగనుల విషయమై దర్యాప్తు చేయించి దేశమంగితికి ప్రయోజనం కలిగించే పనులకు వాటిని వినియోగించమని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తాం. హైదరాబాద్ రాష్ట్రంలోని కొత్తగూడెంనుంచి వరంగల్ కు, సంగారెడ్డి నుంచి కీలేరుకు రైలు మార్గాలను వేయించమనికూడా భారత ప్రభుత్వాన్ని అడుగుతాం."

"పరిశ్రమలను వికేంద్రీకరణ పద్ధతిలో అభివృద్ధిచేయడం అవసరం కనుక మరొక ఎరువుల ఫ్యాక్టరీని ఆంధ్రలో ఏర్పాటు చేయించాలని నిర్ణయించవచ్చు."

"నూనెగింజల పరిశ్రమలోని భూమిసంస్కరణలు, పరిశ్రమల విధానము, కార్మికవిధానాలు, కార్యక్రమాలు, తరతమ తేడాలను తగ్గించేందుకు చేసిన సూచనల విభాగాలను సావధానంగా పరిశీలించి, ముఖ్యంగా మొత్తం ఆదాయాల పరిమితులు, శాసనాలు, భూపరిమితుల భాగాలపైతీసు సూచనలు చేయమని సభ్యులను కోరుతున్నాను."

అంతకుముందు మొదటి పంచవర్ష ప్రణాళికకాలంలో జరిగిన అభివృద్ధి పనులను సమీక్షించుతూ మొత్తం 69 కోట్ల 42 లక్షలకుగాను 1955 డిశంబరువరకు నూటికి రు 71 ప్రభుత్వం ఖర్చుచేశారని మంత్రి వివరించారు. మొదటిప్రణాళిక గడువు పూర్తిఅయ్యేలోగా మరి నూటికి తొమ్మిదిన్నర ఖర్చు చేయగలమని ఆశిస్తున్నామని కూడా చెప్పారు.

చర్చను ప్రారంభించుతూ శ్రీ పి. సుందరయ్య ఇట్లా అన్నారు: ప్రణాళికద్వారా ప్రజల స్థితిగతులను బాగుచేయడానికి జరిగే కృషిని అందరు ప్రశంసించవలసిందే. అయితే రెండవ పంచవర్షప్రణాళికలో సూచించిన కార్యక్రమాలను అమలుజరిపితే ఆ ఆశయాలు నెరవేరుతవా అని నా అనుమానం."

"జిల్లాలో పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడానికి రెండవ పంచవర్ష ప్రణాళికలో అధిక ప్రాముఖ్యమిస్తారని చెబుతూవచ్చారు. కాని ప్రణాళికలో జరిగే మొత్తంపనులకు కేటాయించిన సొమ్ములో మొదటి పంచవర్ష ప్రణాళికలో నూటికి రు 20 పరిశ్రమలకు కేటాయించగా యీ ప్రణాళికలో సుమారు రు 25 కేటాయించారు."

ఎరువులు ఎక్కువగా దిగుమతి అవుతున్న ఆంధ్రకు ఎరువుల ఫ్యాక్టరీని కేటాయించనందుకు చర్చలో పాల్గొన్న సభ్యులలో ఎక్కువమంది అసంతృప్తి ప్రకటించారు.

అమెరికా సహాయాలు

తగ్గించాలనే వాదం

వాషింగటన్, మార్చి 24: విదేశాలకు సహాయం చేయడానికై అమెరికా అధ్యక్షుడు అడిగినంతి డబ్బు కాంగ్రెసు మంజూరు చేసే అవకాశాలు లేవని, అభిజ్ఞులు అనుకొంటున్నారు. శ్రీ ఐసెన్‌హోవర్ కోరిన 486 కోట్ల డాలర్లలోనూ నూరింట 40 పాళ్లు కోత పడవచ్చునని ఈ వర్గాల అభిప్రాయం.

సోవియట్ రష్యా కొత్త పన్నాగాలను ఎదుర్కొనడానికి, ఈ సహాయం ముఖ్యంగా ఆసియాలోనూ, మధ్యప్రాచ్యంలోనూ అవసరమని అధ్యక్షుని వాదం.

అయితే, విదేశాలకు సహాయంచెయ్యడంపట్ల- ముఖ్యంగా ఆర్థికసహాయం విషయంలో, ప్రాతికూల్యం హానాటికీ పెరుగుతోంది. కూర్చల్ సభకం ముగిసినప్పటినుండి ఇది మరింత ప్రస్ఫుటం అవుతోంది.

ప్రస్తుత సితిగతులను పరిశీలిస్తే, 1957 లో విదేశాలకు సహాయం నిమిత్తం 270 కోట్ల డాలర్లకన్న ఎక్కువ మంజూరు కోరగల అవకాశాలు కనబడటంలేదు. ఇదేకనక జరిగితే, ఆసియా, మధ్యప్రాచ్యాలకు చేసే సహాయం కూడా తగ్గుతుంది.

రాష్ట్ర వార్తలు

గుంటూరు

పట్టణ ప్రజా సంక్షేమ సంఘము యువకుల ఏర్పాటయినది. అధ్యక్షులుగా శ్రీ పిచ్చిలి సుబ్బారావ్, ఉపాధ్యక్షులుగా, శ్రీ యాదవపూడి పుల్లయ్య, శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య నుప్తే, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పాలుకూరి రావు, సహాయకార్యదర్శిగా శ్రీ పి.వి.ఎం సాలార్ సాహెబ్, కోశాధికారిగా శ్రీ ముదిగొండ లింగమూర్తి, కార్యవర్గ సభ్యులుగా శ్రీ అబ్బరాజు దక్షిణామూర్తి, శ్రీ దొడ్డి సుబ్బారావు, శ్రీమతి చిలకలపూడి మయ్య, శ్రీ మాదాసు నాగయ్య, పిట్టల వంకటేశ్వర్లు, శ్రీ అర్జా అంజయ్య, శ్రీ దదిలవాడి రామనాథం శ్రీ వంకెలపూడి సాంబిరెడ్డి, శ్రీ కొప్పర్తి వంకటేశ్వరశర్మ, ఎన్నుకున్నారు.

బందరు

సంగం పిర్లంకమ్మ తివద్ద 2 గ్యాలనులు సారా పుంచుకున్నందుకు సబ్ మేజస్ట్రేటు రూ 100 జుల్మానా విధించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు వి. కృష్ణమూర్తినాయుడుగారు రాబర్టుసన్‌పేట అడిషనల్ సబ్‌ఇన్‌స్పెక్టరు డి. యల్.యన్.మూర్తిగారిసహాయముతో బలరామన్న పేట సమీపాన శ్మశానంలో 8 గ్యాలనుల సారాను పట్టుకొని యిద్దరిని అరెస్టుచేశారు.

భీమవరం

సబ్ ఇ

చేనేత వస్త్రాలకు అమెరికాలో గిరాకీ

పరిశ్రమ సలహాదారు వివరణ

విజయవాడ, మార్చి 23 : భారత దేశంలో తయారయ్యే చేనేత వస్త్రాలంటే అమెరికా మహిళలకు చాలా ఇష్టమని ఒక్క న్యూయార్క్ నగరంలోనే కోట్లాదిరూపాయల భారతీయ చేనేత వస్త్రాలను అమ్మవచ్చని అఖిలభారత చేనేత పరిశ్రమ మండలి సలహాదారు శ్రీమతి ఎలిజబత్ బెయిలీ విల్లిస్ అన్నారు.

అఖిలభారత చేనేత మండలి సహాయ డైరెక్టర్ శ్రీ ఎస్. ఆర్. రామకృష్ణన్ వెంటరా శ్రీమతి ఎలిజబిత్ నిన్న ఇక్కడికి వచ్చారు. వారికి ఆంధ్ర రాష్ట్ర చేనేత సహకారసంఘం శాఖా కార్యాలయాధికారి శ్రీ జి. పున్నయ్య స్వాగతం చెప్పారు. శ్రీమతి ఎలిజబత్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు: "భారతీయ చేనేత వస్త్రాలంటే అమెరికా మహిళలకు చాలా ఇష్టం. ఇక వారి అభిరుచికి తగిన వస్త్రాలను తయారుచేయవలసిన బాధ్యత భారతీయ చేనేత పారిశ్రామికులది. పలు ప్రాంతాల్లో తయారయ్యే చేనేత వస్త్రాల నమూనాలను ఆంధ్ర రాష్ట్ర చేనేత సహకారసంఘం చూపించారు. చాలా బాగున్నవి. అమెరికన్ పౌరకార్యానికి 40 గంజా పాడుగు చీరెలు తయారు చేయించాలి."

అమెరికన్ల అవసరాలకుతగ్గ వస్త్రాలను ఆంధ్ర చేనేత పారిశ్రామికులు తయారు చేయగలరని అమెకు శ్రీ పున్నయ్య చెప్పారు.

ప్రస్తుతం సుమారు 6 కోట్ల గజాల చేనేత వస్త్రాలకు విదేశాలలో గిరాకీ ఉన్నది. విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయ ప్రతినిధులతో ఆయా దేశాలలో విక్రయశాలలను అఖిలభారత చేనేత వస్త్రాల విక్రయ మండలి ఏర్పాటు చేస్తారని శ్రీ రామకృష్ణన్ చెప్పారు.

పాకిస్తాన్‌కు కూడా రష్యన్ ఉక్కుమిల్లు

శ్రీ మాలటోవ్ ప్రసంగం

మాస్కో, మార్చి 23 : భారతదేశానికి రష్యా నిర్మించి యిస్తున్న పదిలక్షల టన్నుల ఉక్కుమిల్లును పోలిన భారీ పరిశ్రమను పాకిస్తాన్ కూడా నిర్మాణం చేసి రష్యా నిర్మించి పెట్టగల సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ మాలటోవ్ పాకిస్తాన్ రిపబ్లిక్ దినోత్సవం విందులో పాక్ రాయబారితో ప్రసంగవశంగా చెప్పారు.

పాకిస్తాన్‌ను బాగ్దాద్ కూటంలోనికి లాగడానికి రష్యా మైత్రిచూపుతూ ఆశలు చేస్తున్నదని పాశ్చాత్య వర్గాలు భావిస్తున్నారు. ఇందుకు మాలటోవ్ బాగ్దాదు, రిపబ్లిక్ ఉత్సవాలకు పాకిస్తాన్‌కు ఉపప్రధాని శ్రీ మికోయన్ వెళ్లడం, మాస్కోలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో జరిగిన విందులో సోవియట్ అగ్రనాయకులు పాల్గొనడం తార్కాణాలుగా పేర్కొంటున్నారు.

బాగ్దాద్ కూటం అంతమైపోగలదని ఆశిస్తున్నట్లు శ్రీ మాలటోవ్ పాకిస్తాన్ తాత్కాలిక రాయబారితో చెప్పారట కూడా.

"ఈ కూటంలో ఎటువంటి కూటాలూ లేవు. సమయం రాగలదని విశ్వసిస్తున్నాను" అని శ్రీ మాలటోవ్ అన్నారట.

అనంతపురంజిల్లాలో తృతీయ వికాసకృషి

[illegible] 20 : అనంతపురం [illegible] నిన్న జరిగిన అభివృద్ధిశాఖల డైరెక్టర్ల సమావేశంలో ప్రశంసించారు. ఈ అభివృద్ధి తగ్గిపోకుండా అన్నిరంగాలలోను నిర్వహించవలసినదిగా, అధికారులను కోరారు. మడకశిర అభివృద్ధిప్రాంతం త్వరలో నే సమాజవికాస ప్రాంతంగా మారే అవకాశంగలదని సూచించారు.

ఆగస్టులో మరికొన్ని కేంద్రాలు ఏర్పాటుచేయకలమని తెలిపారు.

జిల్లా ప్రణాళికాధికారి శ్రీ బి. సరసింగరావు ఆ యాపద్దులలో వివిధ అంశాలను, కార్యక్రమాలను వివరించారు.

సోషలిస్టుపార్టీ కార్యవర్గం

కర్నూలు, మార్చి 24: శాసనసభలోని ఆంధ్ర సోషలిస్టుపార్టీ, సమావేశమై శ్రీ కె. వి. జి. రాజు వాయకుడుగాను, బి. రత్నసభాపతి చెట్టిని కార్యదర్శిగాను, కె. వి. కృష్ణమూర్తి రాజును సహచరిగాను ఎన్నుకొన్నది.

ప్రజాసోషలిస్టుపార్టీనుంచి విడిపోయిన తర్వాత. సోషలిస్టులు తొలిసారిగా పార్టీగా ఏర్పడి, కార్యవర్గాన్ని ఎన్నుకోవలసిన అవసరం కలిగింది. ఈ పార్టీలో 13 గురు సభ్యులున్నారు.

సివిల్ కోర్టుల చట్టం

కర్నూలు, మార్చి 24 : మద్రాసు సివిల్‌కోర్టుల చట్టాన్ని సవరిస్తూ, ఆంధ్ర శాసనసభ ఆమోదించిన చట్టం, ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

జిల్లాకోర్టులకు అప్పీలు చేసుకునే దావాల విలువ 7500/-లు ఉండాలని ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది.

రేపల్లె తాలూకా పశుప్రదర్శన

రేపల్లె, మార్చి 22 : రేపల్లె తాలూకా తృతీయ పశుప్రదర్శనం నిన్న పుష్కలంగా జరిగింది. గుంటూరుజిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ బి. మనవాళస్వామి ప్రారంభోత్సవం చేశారు. బహిరంగ సభకు శ్రీ డి. వి. వి. సత్యనారాయణ బాబుగారు అధ్యక్షతవహించారు. అధ్యక్షులు తెనాలి రెవిన్యూడివిజనలు అధికారి శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ కొండూరి సీతారామయ్యగారు పశుప్రదర్శనల అవసరము, పశుపోషణ ఆవశ్యకత వివరించి రైతులు నవీన శాస్త్రపద్ధతులను అవలంబించి పశుసంపదను వృద్ధి చేయుటవలనేనదిగా ఉద్బోధించారు. బహుమతులు పొందిన పశువుల యజమానులకు రేపల్లె జిల్లామునసబు శ్రీ యం. రాజశేఖరరెడ్డి బహుమతులు పంచిపెట్టారు. ఆహ్వానసంఘం తరపున శ్రీ వేజెండ్ల ఆనందరావు వందనసమర్పణ చేశారు.

రాజ్యసభ ఎన్నికల ఫలితాలు

కాంగ్రెస్ విజయం

ఢిల్లీ, మార్చి 24: రాజ్యసభకు జరుగుతున్న ఎన్నికలలో 70 స్థానాలకు 61 స్థానాల ఫలితాలు వెలువడినవి. ఈ 61 స్థానాలలో 58 కాంగ్రెసుకు లభ్యమైనవి. [illegible] స్థానాలకు సభ్యులను నియమిస్తారు.

కాస్ట్రమత సంఘం

[illegible], మార్చి 22: బాప్టిస్ట్ క్రైస్తవ ప్రచారకుల సంఘాల ఆంధ్ర రాష్ట్ర సంఘం సమావేశం ఈనెల 16-18 తేదీలలో కందుకూరులో జరిగింది. సమావేశాలకు రెవరెండ్ పి. [illegible] అధ్యక్షత వహించారు. [illegible] శ్రీ ఎస్. రాఘవులు స్వాగతమిచ్చారు. శ్రీ జి. జార్జి అధ్యక్షతన ప్రచారకుల సమావేశం జరిగింది. కందుకూరు, పొదిలి, కనిగిరి, గుంటూరు, ఒంగోలులకు చెందిన మతిగల ప్రచారకులు సమావేశాలకు వచ్చారు. [illegible], అబ్రహాం అధ్యక్షతన దైవస్తుతి జరిగింది.

[illegible] నుంచి విరమించుతున్న సంఘ కార్యవర్గం పిడ్కోలు సభ శ్రీ చిలకా జోసఫ్ అధ్యక్షతన జరిగింది.

[illegible]యులు కె. జె. ఆశీర్వాదం, బి. జేవిస్ మొదలైనవారల ప్రసంగాలు జరిగినవి. నూతన పాలకవర్గానికి క్రియాశీలురు కె. అబ్రహాం, ఎస్. పాన్యుల్ గారలు అధ్యక్ష ఉపాధ్యాయులుగా ఎన్నికైనారు.

కడమలూరు హరిజన సహకార సంఘం

ఒంగోలు, మార్చి 22: జాతీయ వికాస కార్యక్రమాల ప్రకారం నిడమలూరు హరిజనుల సౌకర్యార్థం బహుళార్థ సాధక సహకార సంఘానికి ఒంగోలు సమాజవికాసకార్యక్రమశాఖ ఉద్యోగి శ్రీ ఆర్. సీతాపతిరావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు ఎస్. ముసలయ్య టి. కోటయ్యగారలు ఈ సహకార సంఘం అధ్యక్షులు కార్యదర్శులుగా ఎన్నికైనారు.

విశాఖరేవు అభివృద్ధి

విశాఖపట్టణం, మార్చి 24: కాల్ టెక్సు నూనె శుద్ధికర్మాగారం పూర్తిగా నెలకొల్పేటప్పటికి విశాఖరేవు చాలా అభివృద్ధి చెందుతుంది.

రేవుతోపాటు ఓడలు లోపలికి ప్రవేశించే కాలవను లోతు, వెడల్పు పెంచుటచేయటానికి గూడా ఆలోచనలు జరుగుతున్నాయి. అప్పుడు 650 అడుగులు పొడవుండే ఓడలు లోపలికి ప్రవేశించటానికి అవకాశం ఏర్పడుతుంది.

పామర్రులో లారీక్రిందపడి బాలిక మరణం

పామర్రు, మార్చి 21: మొన్న గుడివాడనుంచి వస్తున్న ఒక లారీకిందపడి సమావేశాత్తు 10 సంవత్సరాల లంబాడీ బాలిక పడి మరణించింది. పోలీసు దర్యాప్తు సాగుతోంది.

(సమ. వి.)

హరిజనులకు ఉద్యోగాలు

ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, మార్చి 24: హరిజన సంక్షేమ శాఖ అజమాయిషీలోని పాఠశాల ఎడిషనల్ ఉపాధ్యాయులతో సహా ఇతర శాఖల వారిని పాఠశాలల ఇన్‌స్పెక్టర్లుగా నియమించడానికి వీలైన నిబంధన ఉన్నది. అయినా 1950 నుంచి ప్రభుత్వ శాఖలలో ఇతర శాఖల ఉద్యోగులెవరిని ఇంతవరకు పాఠశాలల జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లుగా నియమించలేదని శ్రీ కంబూరి శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి నేడు శాసన సభలో చెప్పారు.

ఒక పులానికని కేటాయించిన ఉద్యోగాలలో నియమించడానికి ఆ పులంనుంచి తగిన అభ్యర్థులు లభించకపోవచ్చు. అంతమాత్రాన ఖాళీలను భర్తీచేయడం న్యాయంకాదని ఈ విషయమై వచ్చిన ఇతర ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

శ్రీ కూర్మయ్య : అర్హతలున్నా కూడా ఉద్యోగాలకు హరిజనులను సర్వీసెస్ కమిషన్ తీసుకోవడం లేదని తెలుసా?

జ : వారుచేసే పరీక్షలను బట్టి వారు నిర్ణయాలు చేస్తారు. వారి నెత్తిన కూర్చుని ఇట్లా చెయ్యమనటం మంచిది కాదు.

శ్రీ కూర్మయ్య : మన దేశంలో ఇంకా పులాలు, పులాలపై ఆలోచనలు ఇంకా పోలేదు. హరిజనులున్నా "తగినవారు" కారని సర్వీస్ కమిషన్‌తోసేస్తున్నారు.

జ : సర్వీసెస్ కమిషన్‌పై నిందవేయడం మంచిదికాదు; న్యాయంకాదు. పులాలు ఉన్నవి కనుకనే హరిజనులకు ప్రత్యేక స్థానాలను కేటాయించి ఉద్యోగనియామకాలు చేయడం జరుగుతోంది. 1937 నుంచి తగినంత మంది హరిజనులు ఉద్యోగాలకు వస్తున్నారని నాకు తెలుసు.

హరిజనకులాలనుంచి గజెటెడ్ ఉద్యోగాలకు అభ్యర్థులను నేరుగా తీసుకునే పద్ధతిని రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని శ్రీ శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

హాలీసిక్కాలో జీతాలు వద్దు

హైదరాబాదు కార్మిక తీర్మానం

హైదరాబాద్, మార్చి 23 : రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలలోని కార్మికులకిస్తున్న జీతభత్యాలను భారతీయ నాణెములలోనికి 15 రోజులలోగా (తగ్గించకుండా) మార్చకపోతే సత్యాగ్రహం ప్రారంభం కొనగలదని ప్రభుత్వానికి తెలుపుతూ రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సంఘం నేడు తీర్మానించింది. శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు.

కార్మికుల జీతాలను మూటికి 16 వంతున పెంచిన బిర్లా పోదరులను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని యితర యజమానులను కోరారు.

వేతన నిర్ణాయకసంఘాల సిఫారసులు అమలుపరచాలని పట్టణ ట్రేడ్ యూనియన్ కూడా అభ్యర్థించింది.

జమీ గ్రామోద్యోగుల జీతాలు

కర్నూలు, మార్చి 23 : తిరుత్తణి గ్రామోద్యోగియుల సంఘాధ్యక్షుడు శ్రీ పి. వి. సుందరవరదులు నాయకత్వంక్రింద శ్రీయుతులు పెమ్మసాని చెంచురాం. బి. భీమిరెడ్డి, ఇ. దొరస్వామి మొదలి, కే. రాయుబిల్లి, కే. వెంకటేశ పిల్లే, ముత్తిపిల్లే రెవిన్యూ మంత్రి శ్రీ కళ్లూరి చంద్రమౌళి, రెవిన్యూ శాఖ కార్యదర్శి శ్రీ యం. టి. రాజును కలుసుకొని ఒక విజ్ఞప్తిని సమర్పించారు. ఈ రెండు తాలూకాల గ్రామములు జమీలలో ఉన్నప్పుడు గ్రామోద్యోగులకు ఇస్తున్న జీతాలను, ఆ గ్రామాలను ప్రభుత్వం తీసుకొన్న తేదీ నాటి నుంచీ ప్రభుత్వ గ్రామాలలో ఉండే లాగున యివ్వాలని కోరారు.

బావులపథకం క్రింద రైతులకిచ్చిన అప్పుల విషయంలో నిర్దేశించిన తేదీ నాటికి—పూర్తి కాని, పూర్తి అవుతున్న బావుల విషయంలో ప్రభుత్వం వారు కొంత ఉదార విధానం అవలంబించ వలసిందిగా కూడా కోరారు.

విద్యావనంలో అందులకు పాఠశాల

విద్యావనం, మార్చి 22 : వినుకొండ తాలూకా బొగ్గరంలోని విద్యావనంలో ఏప్రిల్ నెలనుంచి 25 మంది అంధులకు పుచితి భోజనవసతి సౌకర్యాలతో విద్య నేర్పదలచినట్లు కార్యదర్శి శ్రీమతి జి. పి. ఇవాంజలిన్ ప్రకటిస్తున్నారు. విద్యాలయానికి విరాళాలివ్వాల్సిందిగా ప్రజలను కోరుతున్నారు.

గ్రామ మహిళా సమాజ సభ్యులు 34 మంది పొదుపు ఉద్యమం సాగించనిశ్చయించారు. శ్రీ కె. నారాయణాచారి పుణ్యమానికి ప్రారంభం చేశారు. శ్రీ మంగళగిరి పరవస్తుదాసు పుణ్యస్థానం చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ భగవాన్ దాసు విద్యావనాన్ని సందర్శించి కార్యకలాపాలు పరిశీలించారు.

జాతీయ పరిశ్రమాభివృద్ధి మండలి శ్రీ టి. టి. కృష్ణమాచారి అధ్యక్షతన మార్చి 23 న ఢిల్లీలో సమావేశమైనది.

అర్జెంటైనాలో భారత రాయబారి శ్రీ యన్. రాఘవన్ తమ పరిచయ పత్రాలను ఈమధ్య బోయనస్ ఐర్స్‌లో అధ్యక్షుడు జనరల్ అరంబురుకు సమర్పించారు.

సంస్కృతి; సంపద

ఆచార్య వినోబాభావే

సమాజ శ్రేయస్సును ఉపలక్షించి, స్వార్థాన్ని కొంతవరకూ వదలుకోవడము ఈ సృష్టిలో మానవునకే చెల్లింది. స్వార్థాన్ని త్యజించి, పరోపకారం చేయడానికి అవకాశం లభించినప్పుడల్లా మానవులకు అమేయమయిన ఆనందం కలుగుతుంది. ఇది ప్రకృతి ధర్మం. అయితే, బ్రిటిషువారి హయాంలో డబ్బుకే ఎక్కడలేని ప్రాధాన్యం రావడంతో గ్రామ సీమలలోని కళలూ, వృత్తులూ పరిశ్రమలూ తగిన ప్రోత్సాహం లేకఅడుగంటిపోయాయి. ప్రజలంతా బస్తీలలో తయారైనవాటిని కొనడం మరిగారు. ప్రజలంతా ఆవిధముగా ధనానికి దాసులు కావడంతో వారిలో ప్రేమవాహిని ఇంకిపోయింది. వీరంతా కలిసి ధన సంపాదన కార్యక్రమాన్ని శాస్త్రబద్ధం చేసి, దానికి అర్థశాస్త్రమని పెద్ద పేరు పెట్టారు. కౌటుల్యి (దమ్మిడీలో ఐదవ వంతు) రూకలుగా రూపొందించడం ఎలాగో ఇది నేర్పుతుంది. నిజానికి శాస్త్రం కాదు ఇది, తదాభాసం. పడవ నడపడానికి బయట నీరు అవసరమైనా, పడవలోకి నీరు ఎక్కిందంటే అది మునుగుతుంది. అలాగే, సమాజ అభివృద్ధికి సంపద అవసరమైనా, విడి కుటుంబాలకు అది అంత అవశ్యకం కాదు. కుటుంబంలో ధనాకాంక్ష హెచ్చిందంటే, దానికి నీరు నిండిన పడవ గతి పడుతుంది.

మన గ్రామసీమలు సస్యశ్యామలం కావాలనీ, ప్రతి ఇంటిలోను రాట్నం తిరగాలనీ, పశు సంపద వుండాలనీ, మన తోటలు పుష్కలంగా ఫలపుష్పాలనూ, కాయగూరలనూ పండించాలనీ మనం ఆకాంక్షిస్తూ వుంటాము. వందరూపాయల నోటును దొంగిలించి దొంగ సులభంగా పారిపోగలడు. అయితే అంత విలువగల పంటను దొంగిలించుకోవడం అంత సులభం కాదు.

నేడు ధనవంతులకు ధనం తప్ప మరే సంపదా లేదు. వారికి పొలాల్లో పని చేయడం ఎలాగో తెలియదు. పొలు పితికడంగానీ, రాట్నం తిప్పడంగానీ తెలియదు. అయితే, పారిదగ్గర కాగితం నోట్లూ, నాణాలూ వున్నాయి. వాటిని చూపించి వారు ఎవరినైనా స్వాధీనపరుచుకోగలుగుతున్నారు. గ్రామీణులలో కూడా యీ కాగితం నోట్లను సంపాదించే మోజు ఎక్కువయింది. అందుకే వారు పండించిన పంట వంతనూ యీ కాగితంనోట్లకు అమ్మివేస్తున్నారు. కాగితం తినేవస్తువు కాదు; త్రాగేవస్తువు కాదు; ధరించే వస్తువు కూడా కాదు. అయినా డబ్బే సర్వస్వం అనే మాయ మారుమూల ప్రాంతాలకు కూడా వ్యాపించింది. ఎంత అమూల్యమైన వస్తువునైనా డబ్బు రూపంలో విలువకట్టుతున్నారు. ఒక్కప్పుడు పాలను అమ్మడం పాపంగా పరిగణింపబడేది. ఆ రోజుల్లో కావలసినవారికి పాలను ఉచితంగా పంచిపెట్టేవారు. మరి ఇప్పుడో, భూమిని కూడా నాణాల్లో విలువకడుతున్నారు. ఇదీ పూర్తిగా తప్పు. భూమి మాతృసమానురాలు. కేవుడు భూమిని, బిడ్డలైన మనకు సరంగా ప్రసాదించాడు. భూమి సె సర్వమానవులకు సమాన హక్కులే ఉన్నాయి.

ప్రపంచంలో అశాంతీ, దైన్య దారిద్ర్యాలూ తాండవిస్తున్నాయి. ప్రపంచ పరిస్థితులతో పోలిస్తే, భారతీయుల మనస్సులు ఆక్షుభితంగా ఉన్నాయనే చెప్పవచ్చును. ఇతరదేశాలలో అట్లా కాదు. అక్కడి పరిస్థితుల ప్రాబల్యం వల్ల ప్రజల మనస్సులు వికలమైపోయాయి. ప్రపంచంలోని దేశాలు పరస్పరం భయానుమానాలతో ఆయుధ సేకరణకు పూనుకున్నాయి. కోటాను కోట్ల ప్రజలను ఒక్కతాటిలో భస్మీకరించగల అణ్వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్నాయి.

శాంతి, నిగ్రహం అనేవి భారత దేశీయులకు సహజగుణాలు ఎంతటి దుర్భరమైన కష్టాలు మీదపడ్డా, భారతీయులు శాంతి మనస్కతితో వాటిని ఎదుర్కొనగలుగుతున్నారం టే అందుకు యిదే కారణం. భారతదేశంలో దైన్యాన్నీ, దారిద్ర్యాన్నీ రూపుమాపగలిగామంటే ఈ భూభాగంలో శాంతి సుస్థిరమవుతుంది. ప్రజలలో ఐకమత్యం పెంపొందుతుంది. అందుకే మనకంటే దీనస్థితిలో వున్నవారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంది. గ్రామీణులంతా అత్యంత సహకార సౌమనస్య భావాలతో కృషిచేసినట్లైతే దేశంలో దైన్యాన్ని సమూలంగా రూపుమాపవచ్చును. అందుకే ప్రపంచంలో శాంతిని సుస్థాపితం చేయడానికి, భూస్వామ్య హక్కులను రద్దు చేయాలని నేను చెబుతూ వచ్చాను. గ్రామంలోవున్న భూమి అంతా ఆ గ్రామానికి చెందినదే. అలాగే, దేశంలోని ఫ్యాక్టరీలన్నీ దేశానికి చెందినవే. ఆస్థి కేవలం హక్కుదారు వుండకూడదు. ప్రజలంతా సౌభ్యంగా వుండడానికి యిదే మార్గం. కులాల మధ్య, జాతుల మధ్యా విభేధాలూ, వైషమ్యాలూ, రోజురోజుకూ వృద్ధి అవుతున్నాయి. వాటిని రూపుమాపడానికి మనం ప్రయత్నిస్తున్నాము. భారత ప్రజలుయీ ఆదర్శాన్ని శ్రేష్ఠంగా ఆచరణలో పెట్టగలరు. మానవులంతా ఒకటే అనే సందేశాన్ని భారతావని తిక్కన ప్రపంచానికి ఏనాడో అందజేసింది. గ్రామస్థులందరి మనస్సుల్లోనూ ముందుగా ఇలాంటి మార్పు ఉంటూవస్తే, ఆతరువాత, చట్టం దానంతటదే వస్తుంది. చట్టం తెప్పించడం ముందుగా రావు. అలాగని అవి నాందీవాచక మంటిని కూడా కాదు. ముందుగా కలిగేది ప్రజలలో చైతన్యమే. దాని ఫలితమే చట్టం. ప్రతీపారీ ప్రజలే ముందంజ వేయాలి. ద్రష్టలూ, జ్ఞానులూ, మహర్షులూ, వారికి నాయకత్వం వహిస్తారు. ఆ తరువాతనే, స్మృతికర్తలు వారి అడుగు జాడల్లో పైనుంచి శాసనాలను ప్రసాదిస్తారు. అందుచేతనే అధికారం ఏమైనప్పటికీ, అది ప్రజలదేనని నా నమ్మకం.

శక్తి అనండి, అధికారం అనండి, అది మానవుల హృదయాలలోనూ, ఆలోచనలలోనూ వుంది. ఈ ప్రపంచంలో అన్నిటికంటే శక్తిమంతమైన శక్తి ఆలోచనాశక్తి. రెండవది, ప్రేమబలం, మూడవది, మతం. ఈ మూడింటిని మించింది లేనేలేదు. ఇంక శాసనబలం అనేది యీ మూడుబలాల తరువాతే. అందుకనే, ముందుగా ప్రజలు తమ బలాన్ని గుర్తించి ప్రేమ, మతం, విధి, సత్యం, వీటన్నింటిదృష్ట్యా, తమ బాధ్యతలను గుర్తించినవాడు సమాజం దానంతటదే మారుతుందని నేను ప్రతీవారి చెవిని ఇల్లుకట్టుకుని చెబుతూ వుంటాను. ఇలా ఎన్నిసార్లు చెప్పినా, నాకు విసుగుఅనిపించదుకూడా.

లక్షలాది ప్రజలు అందరూ ఏదో శాసనం వుందని ఆ ప్రకారం జీవించడంలేదు. అసలు చట్టంఅంటూ ఒకటి ఉన్నదన్న సంగతే వారికి తెలియదు. భారతదేశంలో అనేక లక్షలమంది ప్రజలు ప్రతిరోజూ స్నానంచేయనిదే భోజనంచేయరు. ప్రజలందరూ యిలా చేయాలని ఉద్దేశించే శాసనం ఏమైనా వుందా? కాని స్నానంచేయకుండా భోజనంచేయరాదని తరతరాలుగా ప్రజల్లో ప్రచారం జరుగుతోంది. అందువల్ల అది ప్రజల నిత్యజీవితంలో ఒక భాగమైపోయింది. సజ్జనులూ, సాధుసత్తములూ అయిన మహనీయులు కాలికి బలపం కట్టుకుని ఇంటింటికీ వాడవాడకూ వెళ్ళి, యీ సందేశాన్ని ప్రచారం చేశారు. నిజానికి, న్యాయసత్తములూ, సజ్జనులూ అయిన ప్రజలే భారతదేశ భవితవ్యాన్ని తీర్చిదిద్దారు.

భారతదేశం మహర్షులదేశం. ఇక్కడి ప్రజలు ధనానికి ఏనాడూ ప్రాధాన్యం ఇవ్వలేదు. ఏ ఆంగ్లదేశానికో, ఏ అమెరికా దేశానికో వెళ్ళి ఉన్నత విద్య నభ్యసించి ఐహిక సంపదను విశేషంగా ఆర్జించిన వారికెవ్వరినీ గొప్పవాళ్లుగా ఈ దేశ ప్రజలెవ్వరూ పరిగణించలేదు. అలాగే, మారణాయుధాలు ధరించినవారినిగాని, అమేయబాహుబల సంపన్నులను గాని ఏ వాడూ మహాపురుషులుగా పరిగణించలేదు. అయితే, పశుబలం చూసి భయపడిపోయి కొంతకాలంపాటు ఎవరికైనా అణిగిమణిగి పడివున్నారంటే, అది వేళ సంగతి. అలాంటి వారిని వారు తమ అంతరాంతరాల్లో అయినా గొప్పవాళ్లుగా పరిగణించలేదు. ప్రేమైక నిధానమైన హృదయంగల వారినీ, త్యాగసంపన్నులనూ, భగవద్భక్తులైన వారినీ మాత్రమే మహాత్ములుగా పరిగణించి గౌరవించి భారతీయులు పూజించేవారు.

—"పుణ్యక్షేత్ర" సౌజన్యంతో.

మైసూరు రాష్ట్రంలో పోలీసుల సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ హెచ్. నారాయణస్వామి రెడ్డి. సమయోచిత సాహస ప్రదర్శనకు రాష్ట్రపతి పతకాన్ని సంపాదించారు.

బొద్దేరు వాగుచెరువు ఆయకట్టుపై పన్ను

కర్నూలు, మార్చి 24 : నెల్లూరు జిల్లాలోని బొద్దేరు వాగుచెరువు కింద సాగయ్యే ఆయకట్టుపై ఎకరానికి రు. 7-8-0 అదనంగా పన్ను విధించాలని ఆంధ్ర ప్రభుత్వం సంకల్పించారు. ఆ చెరువు నీటితో సాగుజరిగే ఫసలీనుంచి ఈ అదనపు పన్నులు చేస్తారు.

ఆకాశవాణి సాహిత్యగోష్ఠి:

రామాయణ కావ్యత్వం

[శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి]

వాల్మీకి కావ్యములోని మొక భాగమిది. రామాయణ కావ్యత్వమును, అందలి యనుభవములను రాముని మానవత్వమును గూర్చి ఒక కవి యడిగిన ప్రశ్నలకు వాల్మీకి యొసగిన సమాధానములలో కొన్ని వినిపింతును.

వాల్మీకి చెప్పుచున్నారు: అయ్యా కావ్య మిట్లుండును.

"సుకవి చక్కగ బల్కినవాడు మది
మెచ్చుల్ గూర్చె నీ భవ్య కావ్యకళాచర్చ రసధ్వని ప్రముఖ
కావ్యశ్రీ సమున్మేష భావుకమై మానవజీవితానుభవముల్
పొంగించి తాదాత్మ్యజాయకమా కావ్యము మానవాళికి
శ్రేయః ప్రేయములగూర్చదే..."

మరి, రామాయణములో పర్జింపబడిన విశేషములలో కొన్ని యీనాటి మానవానుభవమున కందవుగదా, ఇవన్నియు యథార్థములేనా? అని నీ సందేహము...నిజమే...

తొలినాడు వారికిని దాతలనాడును
నేడు మానవ
వ్రాతము జీవనంబున సుపాథులు
సాంఘిక ధర్మ కర్మసం
ఘాతము లొక్కరూపవె యనంగాఁ
దనసేన అయినప్పు రామ మాం
ధాతల నాడి ధర్మ చరితంబున
నీ సదసత్తుల బ్రమే...
కావున నేఁడు మీకుఁ జవిగా కను
భూతికి రాకయుండు సం
భావన యెల్ల నాఁటి మనభారత
సంఘమునన్ నిరూఢమా
జీవితవృత్తనుందలి విశిష్టత దీనిని
మర్త్యదూరమో
దైవికమో యటంచు, నవితిర్కితసత్య
సామ్యస్థ మందువే.

అట్లుగాదు అంతయు యథార్థమే. అది మీకు తెలియుటకే ఇందు వర్ణించితి. మరియు భరతుడు రామునుపే పట్టాభిషేకము చేసికొమ్మని దశరథునకనగానే రాము డంగీకరించవచ్చునా? అట్లెందుకని యడుగగూడదా యంటివి. మంచిదే...అట్లడిగినచో తండ్రి హృదయము శంకించినట్లు కాదా? అతని పితృభక్తి కొఱవడదా?

కనుక నే...

తనదు నభీరుచి యొట్టయినఁ దండ్రి
హృదయ మింత శంకింపఁ డెతఁడెది
యొంతగొప్పా ఎంతయాత్మ సంయ
మనమా యీదు గాన
కంత గుణపాఠమో లోక
మెఱుఁగలేదు.

ఇంతేగాదు...

తాటక వధింపుమని రోమ్మువడ్డి
సెప్పు పరికితవయని కొగ్గసేసుఁడెయైనఁ జనకు వాజ్ఞగా స్త్రీహత్యయనక చంపె రామహృదయము
ధర్మేతరముగ జనుసె...

ఇంకొకమాట...

కానలకు నేగెడు రామునితోఁడ
దాను బోవ
వంకిలి సెప్పు సీత కెదురా
డెదు రామునకైవ బింకముల్
పొంకములెల సెప్పె యొడఁజుచ్చిన
వూర్మిళ మాట వామె నీ
యంకములో వసాయిక సనాదృత
జేసితి వంటి వేకదా.

అదియొక యూహా...

మానినులబజే కందఱ కయ్యెద నట్టి
భావముల్
బ్రదులకయుండ నాహృదయ వేగము
పొంగులు వాఁబల్కులు
ప్పిదనున వారలుం గలరు...

ప్రేమవిభూతులు జేశకాల పాత్రదశేల వెంట భిన్న రువిదా
గరనంబుల నింపు నింపవో...

సుకవి యీ యనుభూతులు ప్రకటించెడుపట్టవాటిపాత్రలకును నేటి కవీంద్రులకును బ్రాణాదిక సంయమ మొర్పు నేర్పు తీర్పును వలయున్...

ఇక సీతయో రాముని యిల్లాలు;
దశరథుని పెద్దకోడలు;
ఇంటి పెత్తనముతో గూడ
భారతస్త్రీగౌరవమును కాపాడవలసినది. కనుక నేమత్తగారికి ఇల్లప్పగించి భర్త కనువర్తయాటల తన ధర్మమని శ్రీరాము నొప్పించి నొప్పించి పల్కినది.

పాప మూర్తిళ కాయుపపత్తిగలదె
ఆకుమరునున నరవిచ్చినట్టి ముగ్ధ
పతియు దనవంటివాడె తీవ్ర
వ్రతుండు
పశువు మైయుండె నిక
నేమి పల్కగలదు.

సమయమిటులుండె నెందును శాంతి లేద భారతకుటుంబ ధర్మజీవనమునందు పెద్దలకు పిన్నలకు గల హద్దులదులుపుటట్టి వాహనవిధర్మానుగములు దశరథుండు కౌసల్య మూర్తన్వలింటి సీతియును రాముడింటికి జ్యేష్ఠులైరి ధర్మపరుడు సౌమిత్రి స్వార్థపరకైక యసుటచె వాదులాడి లేయనువులేని ఊర్మిళకును సుమిత్ర శేనున్నదయ్య.

కావున వారికూర్చి పలుకందగు మాటలులేవ యెన్నియో
భావములున్నవైనవని పల్కుటకంటె కథా ప్రసక్తిమీ
భావన కందదేయుటయె భావుక మూర్మిళనిట్లు మీరు సం
భావన కందఁదేయుటంటె, చేసినవారు గద మా కృతియున్ జరితార్థమే సుమీ.

ఇంకొక సంగతి రాముని అరణ్య ప్రయాణములో పౌరులతో బాటు ఊర్మిళమాట చెప్పవైతివే-ఆమె గవాక్షమునుండి తొంగిచూడనైన లేదా యుంటివి ఇదిచక్కని భావన...చూడు.

అవి కథాపాత్రలవి వారి యాప్తబంధు పరివారాదు లాండొంటి సంబంధ మెంచితిఱంచి తిలపోయుచో రసజ్ఞులు కరఁగు రామవనయాత్ర నీమర్మరములు కనుమి...

అరుగో సీత యు రామలక్ష్మణులు
యోధ్యారాజమార్గంబులో
నరదంబందున వారి వెంబడి జనం
బాబాల గోపాల మం
దజిలో సూర్మిళ లేద లేద యని
గాదా నల్లదిల్ సూచి, త
త్పుర సౌధాగ్ర గవాక్ష దత్తముఖ
మేదో కంటి నాసాసలన్.

అదెసోభాపరిరూఢ

పెద్ద ఎత్తులో అంబర్ చర్ఖా వాడకం

శ్రీ ధేబర్‌కు అయిష్టం: గ్రామాల్లో అవసరమని వినోబాజీ భావం

ఆదోని, మార్చి 24: ప్రస్తుతం జరుగుతున్న ప్రయోగ పరిశీలనల పర్యవసానం తేలేవరకు అంబర్ చర్ఖాను పెద్ద ఎత్తున వాడడాన్ని ఆపాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. యన్. ధేబర్ అన్నారు.

అఖిలభారత సర్వసేవా సంఘం ఏర్పాటుచేసిన సర్వోదయ కార్యకర్తల సమావేశంలో "రెండవ పంచవర్ష ప్రణాళికలో అంబర్ చర్ఖాకు ఇవ్వవలసిన ప్రాముఖ్యం" అనే విషయమై మాట్లాడుతూ ధేబర్ పైనవివరించిన అభిప్రాయమిచ్చారు.

వినోబాజీ భావం

ఇంకా పరిశీలనలు జరిగే వరకు అంబర్ చర్ఖాను విరివిగా వాడడాన్ని ఆపాలన్న కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయంతో ఆచార్య వినోబా భావే ఏకీభవించలేదు. వినుబాజీఇట్లా చెప్పారు "గ్రామాలన్నింటికి కావలసిన వస్త్రాలను సమకూర్చి చేయగల సాధనంగా అంబర్ చర్ఖా ఉపయోగపడుతుందని ఇదివరలో ఋజువైంది. కనుక ప్రభుత్వం వెంటనే అంబర్ చర్ఖాను ప్రోత్సహించాలి. ప్రభుత్వం ఆపని చేయకపోతే గ్రామం వారాలుగా వచ్చిన గ్రామాలలో భూదానకార్యకర్తలుఈ పనిచేసి చూపిస్తారు. ఆ విధంగా ప్రభుత్వం ఇతర గ్రామాలలో కూడా ఈ చర్ఖాను వాడుకలోకి తీసుకు రావలసిన పరిస్థితి తెస్తారు."

కన్నీటి తుడుపు

రెండవ పంచవర్ష ప్రణాళికలో భారీ పరిశ్రమలకే అధిక ప్రాముఖ్యమిచ్చారని నేటి ఉదయం ఇక్కడ జరిగిన సర్వసేవాసంఘం సమావేశంలో శ్రీ కె. సి. పంతు అన్నారు. పంతు ఇట్లా విమర్శించారు: "రెండవ పంచవర్ష ప్రణాళికలో గ్రామ పరిశ్రమలకు ప్రాముఖ్యమిచ్చాం; ఉద్యోగాలకోసం చూపిస్తామని చెప్పి మాటలన్నీ కన్నీటి తుడుపుమాత్రమే. ప్రణాళికను అమలు చేయడం ప్రారంభించగానే ఈ మాటలన్నీ తుడిచి వేయబడతవి."

[illegible] సమాజ వికాస కార్యక్రమాలు, జాతీయ వికాస కార్యక్రమాలు ఆపివేస్తున్నవి. మా స్థితిగతులు బాగుపడేదాని వీలైనంత నిర్మాణ కృషి కావాలని అడుగుతున్న గ్రామస్థుల కన్నీళ్ళు తుడవడానికి ఈ రబ్బరు ముద్రలకు తెచ్చారు."

శంకర్స్ వీక్లీ చిత్రలేఖన బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 24: చిత్రలేఖనం, శాస్త్రీయరచనలలో 'శంకర్స్ వీక్లీ' పత్రిక అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పిల్లల పోటీలలో, ఉత్తమ చిత్రానికి రాష్ట్రపతి పేరిట ఇచ్చే సువర్ణ పతకం ఇండోనీషియాకు చెందిన మహమద్ అనే 14 సంవత్సరాల బాలుడికి లభించింది. వ్యాసరచనకు ఉపరాష్ట్రపతి సువర్ణపతకం ఎలిజబెత్ అన్ జోన్స్ అనే 14ఏళ్ళ బ్రిటిష్ బాలికకు లభించింది. రేఖా చిత్రాలకు ప్రధాన మంత్రి పేరిట ఇచ్చే 12 ప్రథమ బహుమతులలో రెండు ఐర్లాండ్‌కు, మూడు జపాన్‌కు, యుగోస్లావియా, కెనడా, జర్మనీకి, ఫిన్లాండ్, ఇండోనీషియా, రష్యా, భారత దేశాలకు ఒక్కొక్కటి లభించాయి. వ్యాసరచనకు ప్రధాన మంత్రి పేరిట ఇచ్చే 11 బహుమతులలో భారతదేశానికి 7, బ్రిటన్‌కు రెండు, ఆస్ట్రేలియాకు రెండువచ్చాయి.

ఈ పోటీలలో మొత్తం 57 దేశాలకు చెందిన పిల్లలు పాల్గొన్నారు. రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలూ, వ్యాసాలు 86వేలు వచ్చాయి. ఇచ్చిన బహుమతులు 886 కాటిలో చిత్రలేఖనానికి 266, కేటాయించారు.

బహుమతులలో విదేశాల బాలబాలికలకు వచ్చినవి 217 మిగతావి మన దేశంలో వారికి లభించాయి.

ఈ పోటీకి వచ్చిన చిత్రాలన్నిటినీ ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. ఇవాళ, శ్రీ శంకర్ పిళ్లై, బహుమతులు వచ్చిన వారి పేర్లను ప్రకటించిన వేళ, ఢిల్లీలోని వివిధ దేశాల రాయబార కార్యాలయాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు.

అమెరికా కార్మిక నాయకుని సలహా

వాషింగ్టన్, మార్చి 25: వెనకబడిన దేశాలవారికి సహాయం చెయ్యడానికి అమెరికా అనుసరించడానికి వీలుగా ఒక కొత్త పద్ధతిని నేడు వెనూటారు కార్మికుల సంఘం అధ్యక్షుడు వాల్టర్ రాయిటర్ సూచించారు.

ఈ పథకం ఈలా వుంది. అమెరికా ప్రభుత్వం తమ జాతీయ ఆదాయంలో 2% ధనాన్ని 25 సంవత్సరాలపాటు ఇలా సహాయంకోసం వినియోగించాలి. ఇట్లా చేస్తే, ప్రస్తుతం సహాయం కోసం కేటాయిస్తున్న మొత్తంకన్నా రెట్టింపు ధనం వీటా ఇందుకు లభ్యమౌతుంది. అమెరికా ఇట్లా చేస్తూ రష్యాను గూడా ఇట్లాగే చెయ్యాలని కోరాలి. అప్పుడు ఇలాటి సహాయం అంతర్జాతీయ లక్షణ సమన్వితం కాగలుగుతుంది.

విద్య, గృహవసతి

హైదరాబాదు కృషి

హైదరాబాదు, మార్చి 24: విద్య, గ్రామీణులకు గృహవసతి, యీ రెండు రంగాలలోను హైదరాబాదు మిగతావాటికంటె చాలా ఎక్కువ కృషి చేసిందని ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు నేడు అభివృద్ధి కార్యక్రమాల పాలలో పాల్గొంటున్న వివిధరాష్ట్రాల అధికార, అనధికార ప్రముఖుల ద్వితీయ గోష్ఠిని ప్రారంభిస్తూ అన్నారు.

సమాజవికాస కేంద్రాల పరిపాలకుడు శ్రీ యస్. కె. జే, హైదరాబాద్‌లో పోలీసులు పైతం యీ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం పట్ల హర్షం వెలిబుచ్చినట్లు తెలిపారు.

మరో 69 గ్రామాలకు పంచాయతీలు

ప్రభుత్వ ఉత్తర్వు

కర్నూలు, మార్చి 24: మరో 69 గ్రామాలకు పంచాయతీ బోర్డులను ఏర్పాటుచేస్తూ ఆంధ్రప్రభుత్వం ఉత్తరువులు జారీచేశారు.

జిల్లాలవారీ వివరాలిచ్చి:

కడపజిల్లా: (1) చాకిబండ (2) పరమటికోన (3) గడికోట (4) చట్లూరు (5) పీడివీడు (6) ఎగువగోట్టివీడు (7) గోవిందపల్లి (8) పెద్దగురువలూరు (9) పెద్దారంపాడు (10) రెడ్డిపల్లి (11) తిప్పాయపల్లి (12) ఇటిమర్రిపురం (13) చిన్నచౌకు (14) పెండ్లిమర్రి (15) కొప్పర్తి (16) ఇప్పపెంట (17) భద్రిపల్లి (18) సోమాపురం.

కర్నూలుజిల్లా: (1) పసుపుల (2) కడమలకాలవ (3) తిమ్మాపురం (4) బీరవోలు (5) రామతీర్థం (6) నందివర్గం (7) భూపన్నాడు (8) గోనవరం (9) కేలూరు (10) అయ్యవారికోడూరు (11) చెరువుపల్లి (12) పేమలపాడు (13) ఎర్రగుడిదిన్నె. (14) గోనెగండ్ల (15) పెద్దవంగలి.

చిత్తూరుజిల్లా: (1) కమళ్ళ (2) మేళ్ళచెరువు (3) రంగన్నగారిగడ్డ (4) సారకాయలపేట (5) సన్నూవారిపల్లి (6) మల్లఘంట (7) గుండ్లకట్టనుంచి (8) బొడ్లబండ్లు.

విశాఖపట్టణంజిల్లా: (1) ఉమ్మలాడ (2) రాజుపాలెం (3) పాతబగ్గం (4) బల్లూరు (5) దేశపాత్రునిపాలెం (6) సుందరయ్యపేట (7) వెంకంపేట (8) కొప్పాక (9) రవికమతం.

నెల్లూరుజిల్లా: (1) బందవరం (2) సమశ్వాపురం (3) సానంపూడి (4) నాయుడుపాలెం (5) ఉదనపల్లి (6) సీతిమలూరు (7) పిదిరుపాలెం.

అనంతపురంజిల్లా: (1) పసలూరు (2) దేవనంపల్లపాడు (3) కుమ్మనమ (4) ఇగడూరు (5) కుమ్మెట (6) మాడుగుపల్లి.

శ్రీకాకుళంజిల్లా: (1) తాళ్లవలస-జొన్నవలస (2) ప్రియ (4) పొన్నుగుట్టవలస.

తూర్పుగోదావరిజిల్లా: (1) నవఖండ్రవాడ (2) చిర్యానం.

పశ్చిమగోదావరిజిల్లా: కొమరాడ.

స్టాలిన్ పేర ఊళ్లు

పేరుమార్పు ప్రయత్నం

వాషింగ్టన్, మార్చి 25: రష్యాలో స్టాలిన్ వ్యతిరేకోద్యమం దేశపట రచయితలకు కంగారు పుట్టిస్తున్నది. రష్యా ప్రస్తుత అధినేతలు స్టాలిన్ పేరునఉన్న పట్టణాలపేర్లు, గ్రామాల పేర్లు మార్చాలంటే, తాము తడవలని వచ్చే కష్టాలను సోవియట్ భౌగోళశాస్త్రజ్ఞులు నిన్న సమావేశమై చర్చించుకున్నారు.

రష్యాలో స్టాలిన్ పేరున పట్టణాలు ఎన్నో వున్నాయి. స్టాలినోఅని, స్టాలినాబాద్ నేర్, స్టాలిన్‌గ్రాడ్స్క్, ఇట్లా ఈ పేర్లలో ఎన్నో పట్టణాలువున్నాయి. ఇవిగాక స్టాలిన్ పేరును తిరిలించుకున్న గ్రామాలే 62 పైగా వున్నాయి. ఇప్పుడు ఈపేర్లను తొలగించాలంటే తిరిగి పటాలను తయారు చేయవలసి వస్తుంది. ఇది ఎన్నో ప్రయాసలతో కూడినపని.

పట్టణాలకు ఋణాలు

పారిశుద్ధ్య నిర్మాణాలకోసం

కర్నూలు, మార్చి 25: రాష్ట్రంలో స్థానిక సంస్థలు రూపొందిన పట్టణ నీటి సరఫరా మురుగు నీటి పారుదల, పథకాల అమలుకు కేటాయించిన రు. 75 లక్షలలోను (1955-56 సంవత్సరానికి) రెండవ వాయిదా క్రింద రు. 25 లక్షల ఋణాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ మంజూరుచేసింది. ఈ మొత్తాన్ని క్రింద తెల్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పంపణీ చేసింది.

గుంటూరు నీటి సరఫరా రు. 60 వేలు, కాకినాడ నీటి సరఫరా 1, 8, పార్టు పథకాలకు రు 1 లక్ష 7 వేలు విశాఖనీటి సరఫరా అంచెనా రు. 88 వేలు విజయవాడ నీటి సరఫరా రు 88 వేలు, హిందూపురం రు. 1 లక్ష 6 వేలు, కడప రు 1 లక్ష 5 వేలు, నంద్యాల రు 1 లక్ష 41 వేలు, చిత్తూరు రు 1½ లక్ష, గుంతికలు (రెండవ దశ) రు.79 వేలు, విజయవాడ మురుగు పారుదల రు. 80 వేలు, విశాఖ నీటి సరఫరా, అనంతపుర నీటి సరఫరా రు. 50 వేలు, గోస్తని నీటి సరఫరా పథకం రు 14 లక్షల 5 వేలు, క్రికాకుళం రు. 50 వేలు.

నాగా దౌర్జన్య వాదులపై చర్యలు

రహస్య స్థావరాలపై సైనికుల దాడులు

షిల్లాంగ్, మార్చి 26: నాగాజాతి తిరుగుబాటుదార్ల కాటు మాటు స్థలాల మీద ప్రభుత్వం సేనల దండయాత్రలను కొనసాగిస్తూనే ఉన్నాయి. చింగ్టియాకు 14 మైళ్ల దూరంలోవున్న ఒక పెద్ద కాటుస్థలాన్ని పట్టుకొని సైన్యాలు నాశనం చేశాయి.

నాగాజాతి దౌర్జన్య వాదులంతా పారిపోయారు. ఒక 7 బందిని మాత్రం సైన్యాలు పట్టుకుంది.

ఇదికాక యింకో మాటు స్థలాన్ని గూడా సైన్యం పట్టుకొని నాశనం చేసింది. ఇది కూడా దగ్గరఉంది. నాగాజాతి తిరుగుబాటు దార్లలో ఫిజోకు సమాదరుడు, ఫిజోకు నాయకుడు అయిన ఒక డు తీవ్రగాత్రుడై, ఈ సందర్భంలో పట్టుబడ్డాడు.

అండమాన్ దీవులలో భూములు

ప్రస్తుతానికి ఇవ్వరాదు

కర్నూలు, మార్చి 25: అండమాన్ దీవులలో భూములు ఇచ్చి స్థిరనివాస సౌకర్యం ఏర్పాటుచేసే కార్యక్రమంలో ఆంధ్రనుంచి వచ్చే కుటుంబాలకు అవకాశమివ్వడం ప్రస్తుతం సాధ్యం కాదని ఆంధ్రప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలియచేశారు.

అందువల్ల యీ సందర్భంలో ఇది వరకు ప్రకటించిన పథకాన్ని అమలు చేయడం సాధ్యంకాదని వివరించుతూ రాష్ట్రప్రభుత్వం నేడొక ప్రకటన చేశారు. మళ్లీ కార్యక్రమం పరిశీలనకు వచ్చినప్పుడు ప్రభుత్వం ప్రజలకు ఆ విషయం తెలియజేస్తారు.

"ఐక్యాంధ్ర"

అమలాపురం, మార్చి 20: రాష్ట్రాల పునర్విభజన బిల్లుకు హర్షం వెలిబుచ్చుతూ శ్రీ నుమ్మశీదల వెంకట సుబ్బారావు ఒక ప్రకటనచేశారు. త్రిత్వ ఏర్పడే 15 రాష్ట్రాల భవిష్యత్తు అవసరమయితే రాజ్యాంగాన్ని సవరించి అయినా చట్టబద్ధం చేయాలని కోరారు. మండల సంఘాలను ఏర్పాటుచేయడం వృథాయనీ, ఆ పుద్దేశం విరమించుకోవాలనీ సూచించారు. నూతన ఆంధ్ర రాష్ట్రానికి "ఐక్యాంధ్ర" పేరు తగునని తెలుపుతున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ అభివృద్ధి

కర్నూలు, మార్చి 25: ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ వి. ఎస్. కృష్ణా, శ్రీ యం. వి. కృష్ణారావు, శ్రీ యం. ఆర్. అప్పారావు, మరో యిద్దరు సెనేట్ సభ్యులు నిన్న ముఖ్యమంత్రిని కలుసుకొని ద్వితీయప్రణాళికా కాలంలో అమలు జరుపదలచుకున్న విస్తరణ పథకాలకు ప్రభుత్వం సహాయపడాలని కోరారు.

గ్రాంట్లసంఘానికి సమర్పించిన యీ పథకాలకు అయ్యే పెట్టుబడి ఖర్చుకు 148 లక్షల 24 వేలు, సాలీనా ఖర్చు రు 22 లక్షల 15 వేలు. గ్రాంట్లసంఘం మూడింట రెండు వంతుల పెట్టుబడి ఖర్చునుభరిస్తుంది. తతిమాది రాష్ట్రప్రభుత్వం భరించాలి. (విశ్వవిద్యాలయానికి స్వాయత్త లేదుగనుక.)

ఈ విషయమై ఆలోచిస్తామని శ్రీ గోపాలరెడ్డి హామీయిచ్చారు.

ఆర్థిక సహజీవనంకోసం దేశాల సహకారం

సైనికకూటాలు ఆయుధాలపోటీ కూడవని పోలిష్ ఆర్థికవేత్త భావం

న్యూఢిల్లీ, మార్చి 24: శాంతియుత సహజీవనం సాగాలంటే సామ్యవాద ధనికవర్గ దేశాలమధ్య వ్యాపారం, సహకారంద్వారా వెనుకబడిన దేశాల స్థితిగతుల అభివృద్ధి జరగాలని పోలిష్ ఆర్థికశాస్త్ర నిపుణుడు శ్రీ సోకర్‌ల్యాంగ్ నేడు ప్రపంచ వ్యవహారాల భారతీయ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు,

"నేటి అంతర్జాతీయ రాజకీయాలలో యీ సహజీవన సిద్ధాంతం అత్యంత ప్రముఖస్థానం వహిస్తున్నది. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు దీనికి పునాదివంటిది. ఆర్థికరంగంలో ప్రచ్ఛన్న యుద్ధంద్వారా పాశ్చాత్య దేశాలకే దెబ్బతగిలింది. వెనుకబడిన దేశాలు కూడా ముందుకు పొగడానికి వీలులేక పోతున్నది. ముఖ్యంగా చైనాతో వాణిజ్యంపై నిర్బంధాలు తొలగాలి."

"సైనిక కూటాలు, ఆయుధాల పోటీ ద్వారా యీ సిద్ధాంతం సఫలీకృతం కాజేరదు. పశ్చిమ రాజ్య సమితి అధ్వర్యాన అంతర్జాతీయ సహకారం అవసరం." అని చెప్పారు.

సుంకేసుల పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

కడప, మార్చి 28: సుంకేసుల గ్రామంలోని బోర్డు ప్రాథమిక పాఠశాల భవనానికి అభివృద్ధిశాఖ డిప్యూటీ కమీషనరు శ్రీ జి. సింహాద్రి యీ ఉదయం ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కె. రంగారావు నిషేదిక చదివారు. శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ ఎవరి తప్పులను వారు గుర్తించుకోలేకపోవడం సమాజమనీ, సమాజ వికాస ప్రాంతాల్లో జరిగే పనిని సరిగా సమీక్షించడానికి తగిన అధికారి డిప్యూటీ డైరెక్టరుఅని అన్నారు. వారి సలహాలనువారి పాటించాలని కోరారు. సమాజాభివృద్ధి కార్యక్రమాలపాలు వివరించారు. ఇంతవరకు జిల్లాబోర్డులు, యితర ప్రభుత్వ సంస్థలు నిర్వహించిన బాధ్యతలను యిక ప్రజలే స్వీకరించాలని కోరారు.

శ్రీ సింహాద్రి ప్రారంభం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలలో గ్రామస్థులు విరివిగా పాల్గొనాలని కోరారు. సమాజ వికాస పథకాల ప్రాముఖ్యం వివరించారు. పొగడూరునిపాయ్యిలను ఎక్కువగా వుపయోగించుకోవాలని కోరారు. విశోష ప్రదర్శనలు జరిగాక శ్రీ రంగారావు వందన మర్పించారు.

తరువాత ఖాజీపేటకు శ్రీ సింహాద్రి వెళ్ళారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ మోసెస్ స్వాగతమిచ్చారు.

ట్యూనీషియాలో ఎన్నికలు ప్రారంభం

ట్యూనిస్, మార్చి 25: స్వతంత్రమైన ట్యూనీషియా నెలకొల్పుకోబోయే మొట్టమొదటి రాజ్యాంగసభకు ఇవాళ ఎన్నికలు ప్రారంభం అయ్యాయి. ఇందులో 98 మంది సభ్యులుంటారు.

పోటీ ప్రధానంగా రెండు పక్షాలకు జరుగుతోంది. ఒకటి నియోడస్తూర్ పార్టీ ఆధ్వర్యాన పనిచేస్తే 'జాతీయ సంఘటన' దీనికి ప్రతిపక్షం "స్వాతంత్ర్య, అభివృద్ధి సాధక సంఘం" అనేది. ఇందులో కమ్యూనిస్టుపార్టీ, వివిధ కార్మిక సంఘాలూ, సంస్థలూ ఉన్నాయి. పోతే, స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నారు.

రాజ్యాంగసభ, ట్యూనీషియా 'బే' అధ్యక్షుడితన ఏప్రిల్ 8 న తొలిసారిగా సమావేశం అవుతుంది.

ఎక్స్‌ప్రెస్ సామాను రైళ్లు

న్యూఢిల్లీ, మార్చి 24: ఏప్రిల్ మొదటి తేదీనుంచి, దేశంలో అరు ప్రధాన మార్గాలలో త్వరగా సామాను చేరవేసే ఎక్స్‌ప్రెస్ గుడ్సురైళ్లను ప్రవేశపెట్టుతున్నారు. ఒక నియమిత కాలంలో ఈ సామాను చేరవేసేటట్లు రైల్వే శాఖ పూచీయిస్తారు.

"ఆ ఆరుమార్గాలు: ఢిల్లీ - కలకత్తా; ఢిల్లీ-బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, బొంబాయి - కలకత్తా, కలకత్తా - మద్రాసు, బొంబాయి- మద్రాసు.

ఈ కొత్త ఎక్స్‌ప్రెస్‌లను ప్రతి మార్గంలోనూ వారంలో రెండురోజుల పాటు నడపటానికి రైల్వేశాఖ ఆలోచిస్తున్నది. ఉత్తరోత్తరా దీన్ని వారంలో మూడు రోజులకు వీలుగా ఎక్కువ రోజులపాటు నడపటానికి ప్రయత్నాలు జరుగుతాయి.

ఈ రైళ్ళవల్ల కేవలం ఆ చివర యీ చివరలో ఉన్న నగరాల కాకుండా మార్గమధ్యంలో ఉన్న ప్రధాన వాణిజ్య కేంద్రాలకు గూడా ఉపయోగంగా ఉంటుంది.

ఈ ప్రత్యేక సర్వీసుకు, మొత్తం సరకులమీద రూపాయకు 6 పైసలు అదనంగా ఉంటుంది.

పశ్చిమ ఆసియా రక్షణ సమస్య

సమితి బాధ్యతగా చేసే సత్సంకల్పం

వాషింగ్టన్, మార్చి 25: పశ్చిమ ఆసియా శాంతి సంరక్షణకు సంబంధించిన బాధ్యతనంతా ప్రస్తుతం అమెరికా నాయకులు సమితిమీద వుంచేస్తున్నారు. పశ్చిమవారంలో భద్రతా సంఘం సమావేశమవుతుంది. ఈ సందర్భంలో సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ అక్కడి పరిస్థితులను నివేదిస్తారు.

పశ్చిమ ఆసియాలో తగాదా వస్తే తాను పంటరిగానైనా సరే అందులో ప్రమేయం పెట్టుకుతీయతానని బ్రిటన్ అంటూ వచ్చింది. అయితే యీ పనిని అమెరికా, ఫ్రాన్సులతోను, సమితితోనూ చర్చించిగాని చెయ్యనిదనిఅంటున్నది. ఇందుకు పరిశీలనలు సంతోషిస్తున్నారు.

బ్రిటన్ ఈ ఎత్తును అమెరికాగూడ యిందులో ప్రవేశ పెట్టడానికనే ఎత్తిందని, అందుకు అను గుణంగానే శ్రీ బ్రిటన్ హోవర్ తనుమాట ఇచ్చారని గూడా తెలుస్తున్నది.

పశ్చిమ ఆసియా వ్యవహారాలపై అమెరికాలో చలామణీలో వున్న భావాలు ఇల్లావున్నాయి. (1) ప్రముఖ ప్రాంతాల దాపుల్లో సైన్యాలను ఉంచి సమితి కార్యదర్శిద్వారా శాంతిప్రయత్నాలు చెయ్యడం (2) ఈలోగా కార్యదర్శి కృషి భగ్నం అయ్యే పనియేమీ చెయ్యకుండా వుండటం; అంటే అమెరికా బాగ్దాదు సంధిలో చేరదు. ఇజ్రేల్‌కు ఆయుధాలు ఇవ్వదు. (3) ఇక ఆ ప్రాంతాలలో ఆర్థికస్థితిగతులు బాగుపడేందుకు ఆయా దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరేటందుకుప్రయత్నం చెయ్యడం పీటిల్లో జోర్డాన్ నదిపై జాన్‌సన్ పథకంవున్నదంటున్నారు. (4) సమితి కార్యదర్శి కృషి ఏమైనది తేలిన తర్వాత అన్ని విషయాలను 1950 లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు కలిసి పశ్చిమ ఆసియాను గురించి చేసిన ప్రకటన పురస్కరించుకొని ఆలోచిస్తారు.

శ్రీ హామర్‌షెల్డు దౌత్యం గనుక చెడిపోతే, రష్యానుగూడా కలుపుకొని పశ్చిమ ఆసియా వ్యవహారాలను చర్చించడం మంచిదేమోనని కొందరు భావిస్తున్నారు. అట్లా చేసినట్లయితే ఆయుధాల పోటీలేకుండా వ్యవహారాన్ని నడిపించవచ్చునని వీరిభావం.

సమితి బాధ్యతగా చేసే సత్సంకల్పం

వాషింగ్టన్, మార్చి 25: పశ్చిమ ఆసియా శాంతి సంరక్షణకు సంబంధించిన బాధ్యతనంతా ప్రస్తుతం అమెరికా నాయకులు సమితిమీద వుంచేస్తున్నారు. వచ్చేవారంలో భద్రతా సంఘం సమావేశమవుతుంది. ఈ సందర్భంలో సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ అక్కడి పరిస్థితులను నివేదిస్తారు.

పశ్చిమ ఆసియాలో తగాదా వస్తే తాను పంటరిగానైనా సరే అందులో ప్రమేయం పెట్టుకుతీయతానని బ్రిటన్ అంటూ వచ్చింది. అయితే యీ పనిని అమెరికా, ఫ్రాన్సులతోను, సమితితోనూ చర్చించిగాని చెయ్యనిదనిఅంటున్నది. ఇందుకు పరిశీలనలు సంతోషిస్తున్నారు.

బ్రిటన్ ఈ ఎత్తును అమెరికాగూడ యిందులో ప్రవేశ పెట్టడానికనే ఎత్తిందని, అందుకు అను గుణంగానే శ్రీ బ్రిటన్ హోవర్ తనుమాట ఇచ్చారని గూడా తెలుస్తున్నది.

పశ్చిమ ఆసియా వ్యవహారాలపై అమెరికాలో చలామణీలో వున్న భావాలు ఇల్లావున్నాయి. (1) ప్రముఖ ప్రాంతాల దాపుల్లో సైన్యాలను ఉంచి సమితి కార్యదర్శిద్వారా శాంతిప్రయత్నాలు చెయ్యడం (2) ఈలోగా కార్యదర్శి కృషి భగ్నం అయ్యే పనియేమీ చెయ్యకుండా వుండటం; అంటే అమెరికా బాగ్దాదు సంధిలో చేరదు. ఇజ్రేల్‌కు ఆయుధాలు ఇవ్వదు. (3) ఇక ఆ ప్రాంతాలలో ఆర్థికస్థితిగతులు బాగుపడేందుకు ఆయా దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరేటందుకుప్రయత్నం చెయ్యడం పీటిల్లో జోర్డాన్ నదిపై జాన్‌సన్ పథకంవున్నదంటున్నారు. (4) సమితి కార్యదర్శి కృషి ఏమైనది తేలిన తర్వాత అన్ని విషయాలను 1950 లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు కలిసి పశ్చిమ ఆసియాను గురించి చేసిన ప్రకటన పురస్కరించుకొని ఆలోచిస్తారు.

శ్రీ హామర్‌షెల్డు దౌత్యం గనుక చెడిపోతే, రష్యానుగూడా కలుపుకొని పశ్చిమ ఆసియా వ్యవహారాలను చర్చించడం మంచిదేమోనని కొందరు భావిస్తున్నారు. అట్లా చేసినట్లయితే ఆయుధాల పోటీలేకుండా వ్యవహారాన్ని నడిపించవచ్చునని వీరిభావం.

బాగ్దాద్ కూటం

పాక్-టర్కీ ప్రధానుల ప్రకటన

కరాచీ, మార్చి 24: బాగ్దాద్ ఒప్పందాన్ని అనుసరించుకొని వుంటామని పాకిస్తాన్-టర్కీ ప్రధాన మంత్రులు నేటిరాత్రి ఒక సమిష్టి ప్రకటన చేశారు. ఈ ఒప్పందం ప్రయోజనకారి అయ్యేట్లు తమ శాయశక్తులా పని చేస్తామనిగూడా వీరు ఉద్ఘాటించారు.

ఈసంధి చాలా సృజనాత్మకంగా వున్నదనీ, దీనివలన దుష్ఫలితాలు వచ్చే వీలులేదని వీరు పేర్కొంటున్నారు.

పాక్ రిపబ్లిక్ దినోత్సవాలకు వచ్చిన టర్కీ ప్రధాని, విదేశాంగ మంత్రులు, పాక్ విదేశాంగమంత్రి, ప్రధానమంత్రులతో మంతనాలు జరిపారు. ఈసమావేశములలో వీరు యీ రెండుదేశాలను ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలనుగూడా చర్చించారు. ఈ సమస్యలు త్వరగా పరిష్కారంకావాలనే విషయంలోగూడా వీరిమధ్య ఏకీభావం కుదిరింది.

పాక్ నాయకుల టర్కీ సందర్శన

కరాచీ, మార్చి 25: టర్కీ సందర్శించవలసిందిగా టర్కీ అధ్యక్షుడు సెలాల్ బయార్ మంపిన ఆహ్వానాన్ని పాక్ ప్రధాని, అధ్యక్షుడు, యిరువురూ ఆమోదించారని తెలిసింది. తేదీలు నిర్ణయంకాలేదు. టర్కీ ప్రధాని మెండెరెస్ యీఆహ్వానాన్ని అందజేశాడు.

ఉభయులు అన్నివిషయాలు చర్చించుకున్నట్లు అన్నిసమస్యలలోను పరస్పరం సహకరించుకోగలమని ఒక సంయుక్తప్రకటనచెలువడింది. బాగ్దాద్ సంధికి టర్కీ, పాకిస్తాన్ ప్రధానులు పూర్తిగా సహకరించి నిశ్చయించినట్లు యిందులో తెలిపారు.

అంబర్ చర్ఖా సర్వోదయ సిద్ధాంతానికి విరుద్ధం

శ్రీ కుమారప్ప అభిప్రాయం

ఆదోని, మార్చి 24: అంబర్ చర్ఖా అనేదొక చిన్నమర అని శ్రీ కె. పి. కుమారప్ప విమర్శించారు.

సర్వసేవాసంఘం సమావేశంలో మాట్లాడుతూ "అంబర్ చర్ఖా సర్వోదయ సిద్ధాంతాలకు విరుద్ధం. ఆలోచించవలసిన ప్రధాన సమస్యలనేకం ఉండగా యీ విషయమై అనవసరంగా కాలాన్ని వృథాపోయకండి" అని శ్రీ కుమారప్ప సలహాచెప్పారు.

బొంబాయి కోసం సత్యాగ్రహం

న్యూఢిల్లీ, మార్చి 24: బొంబాయి నగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చించే నిమిత్తం [illegible] గ్రామంలో మొదటి [illegible] మహాసభ కార్యదర్శి శ్రీ [illegible] నడిపిస్తారని తెలుస్తున్న [illegible] గ్రామం మార్చి 27 న బొంబాయిలో ప్రారంభం అవుతున్నది.

పట్టణాల్లో సౌకర్యాలు

అధ్యక్షుడు, ప్రముఖోద్యోగులు ఉన్న సంఘాల ఏర్పాటు

కర్నూలు, మార్చి 25: పట్టణాల్లో పారిశుద్ధ్యాలను ఎక్కువచేసేందుకు జరిగే కృషిని సమన్వయం చేయడానికి పురపాలక సంఘం అధ్యక్షుడు, కమీషనరు, ఇంజనీరులతో కార్యనిర్వహణ సంఘాలను ఏర్పాటుచేయమని ఆదేశించుతూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సంఘాల ఏర్పాటు కర్నూలులోగడచేసిన ఉత్తరువులను రద్దు చేసి ఇప్పుడీ ఉత్తరువులు జారీచేశారు.

ఆరోగ్యశాఖాధికారి గాని, ఇంజనీరుగాని లేని పురపాలక సంఘాలున్న ప్రాంతాల్లో మిగతా ఉద్యోగులు అధ్యక్షులతో యీ సంఘాలను ఏర్పాటుచెయ్యాలి.

అధికారులందరు పరస్పర సహకారంతో పనిచేసి పౌరులకు కావలసిన సౌకర్యాలను ఎక్కువచేసి, ఆసందర్భంలో వచ్చే చిక్కులను పరిష్కరించడం ఈ సంఘాల లక్ష్యం. ఈపనులు చక్కగా జరగాలంటే పురపాలక సంఘ ఉద్యోగులు పరస్పర సహకార సద్భావంతో పనిచేయడమేకాక, కార్యనిర్వాహణాధికారికి పురపాలక సంఘానికి పురపాలక సంఘం అధ్యక్షునికి మధ్య కూడా సహృద్భావసహకారం ఉండడం చాలా అవసరం. ఈ లక్ష్యసాధనకుఅవసరమైన సుహృద్భావ వైఖరితో పురపాలక సంఘాల ఉద్యోగులు, అధ్యక్షులు వ్యవహరించుతారని ప్రభుత్వం ఆశిస్తున్నారు.

కార్యనిర్వహణ సంఘం కనీసం వారానికొక పారైనా సమావేశమై ఆ వారంలో జరిగిన పనిని సమీక్షించి వచ్చే వారంలో చేయవలసిన పనిని నిర్ణయించాలి. ఇటువంటి సమావేశాలకు సంఘ సభ్యులందరు రావాలన్న నిర్బంధమేమీ లేదు. కాని పురపాలక సంఘం పనిపై ఇంకోవూరు వెళ్ళవలసి వస్తేను, సెలవులో ఉంటేను తప్ప, విధిగా యీ సమావేశాలకు పురపాలక సంఘం ఉద్యోగు లందరు హాజరు కావాలి.

పురపాలకసంఘం అధ్యక్షుణ్ణి, ఇతర ఉద్యోగులను సంప్రదించి సమావేశాల తేదీలను కమీషనరు నిర్ణయించాలి. సమావేశాలలో జరిగిన కార్యక్రమం నివేదిక పత్రులను పురపాలక సంఘాల ప్రాంతీయ ఇన్‌స్పెక్టర్, స్థానిక పరిపాలనా శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్, కలెక్టరు, ఆరోగ్యశాఖ డైరెక్టరు, పారిశుద్ధ్య శాఖ ఇంజనీర్ లేక ప్రధాన ఇంజనీర్ కు ప్రభుత్వానికి పంపించాలి.

తుమ్మపాల చక్కెర ఫ్యాక్ట

లక్ష ఎకరాల ముంపు నివారించటం ధర్మం

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 25: 'కనీసం లక్ష ఎకరాలను ముంపులో నాశనం చేస్తున్న బుడమేటి వరద నివారణకు బుడమేరు రిజర్వాయరును మళ్ళింపు కాలవను గట్ల పునర్నిర్మాణాన్ని ఒకేసారి ప్రారంభించి లోగడ మంజూరైన ప్రకారం ఉత్తరువులు యిచ్చి, కృష్ణాజిల్లా ప్రజలకు న్యాయం చేకూర్చవలసిందని కోరుతూ నిన్న ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి కృష్ణాజిల్లా శాసనసభ్యులు ఏడుగురు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

శ్రీయుతులు కొడాని వెంకటరత్నం, శివరామప్రసాద్, మల్లిపూడి రాజేశ్వరరావు, కమ్మిలి అప్పారావు, వేముల కూర్మయ్య, పేట బాపయ్య, కె. వి. రమణయ్య నాయుడు ఈ విజ్ఞప్తిపై సంతకాలు చేశారు.

వీరు ఇలా చెప్పుకున్నారు: బుడమేటి వరదల నివారణ చేయమని మీ దాదాపు 70 సంవత్సరాలనుంచి ప్రజలు ఆందోళన సాగిస్తున్నారు. దీర్ఘకాల పరిశీలన అనంతరం బుడమేటి వరద నివారణకు ఏకకాలంలో మూడు పథకాలను అమలుచేయడం, అత్యావసరమని ఇంజనీరు చెప్పగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించారు.

బుడమేటివరద నివారణ పథకాలను అమలు జరుపుదామని ప్రభుత్వం ప్రకటించినందుకు వేలకొలది రైతులు మీతో సంతోషించారు. ఇంతే గాక బుడమేరు రిజర్వాయర్‌కు మళ్ళింపు కాలవకు లెండర్లుకూడా పిలిచారు. ఇలాటి స్థితిలో లోగడ అవిభక్త రాష్ట్రంలో చీఫ్ ఇంజనీర్ గా ఉన్న శ్రీ ఏకాడో బుడమేటి వరదలపై వ్రాసిన అభిప్రాయాన్ని ఆధారంచేసుకొని యీ పథకం లాభసాటికాదని పబ్లిక్ వర్క్స్ శాఖ అపి వేశారు.

బుడమేటి రిజర్వాయర్‌కు కోటిరూపాయలు మళ్ళింపు కాలవ పథకానికి 20 లక్షలు, కరకట్టలకు 28 లక్షలు మంజూరుకాగా, పై మూడు పథకాలలో మళ్ళింపు కాలవ పథకం ఒక్కటే అమలు జరుపుతున్నట్లు బడ్జెట్టును బట్టి తెలుస్తున్నది.

కాబట్టి పై మూడు పథకాలను ఒకే [illegible] అమలు [illegible] లక్షలాది ఎకరాలకు వరద [illegible] చస్తున్న వరదలను నివారించి ప్రజల ఇబ్బందులను తగ్గించి సుఖం కలిగించటం ప్రభుత్వం ప్రధాన ఆశయమని మీకు ముఖ్యమంత్రిని చేసుకుంటున్నాం.

ఒకవేళ వరద నివారణకు పెట్టుబడులు [illegible] ఖర్చులో కొంత మొత్తాన్ని రాబట్టవలసి వస్తే ప్రభుత్వం ఉద్దేశించినట్లయితే ఆంధ్ర సంఘం, శ్రీ దండిమెడ వరద నివారణవల్ల లాభం పొందే కంకటసుబ్బారావు రచించిన 'జేలల నుంచి అభివృద్ధి పన్ను వసూలుచేయడం' (భర్జీ రాజ్యపతనం) నాటకాన్ని ప్రదర్శించారు. గత ఆదివారం ఉదయం న్యూ ఎంపైర్ థియేటర్‌లో జరిగిన ఈ ప్రదర్శనానికి, ఉప రాష్ట్రపతి మూడు పథకాలను అమలు చేయించాలని కోరుతున్నాము.

ఉపముఖ్యమంత్రికి కథా విజ్ఞప్తి

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, బుడమేరు రిజర్వాయర్ పథకాన్ని అమలుజరపటం విషయమై ప్రత్యేక విధానాన్ని మరో పర్యాయంతీసుకోవలసిందిగా ఉపముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఈ విషయాన్ని తిరిగి విచారించగలమని ఉప ముఖ్యమంత్రి హామీ చేశారు.

సామ్యవాద వ్యవస్థ నిర్మాణం

శ్రీ ఓబులరెడ్డి హితవు

కర్నూలు, మార్చి 25: సామ్యవాద వ్యవస్థ నిర్మాణానికి తమ జీవితాలను అంకితం చేయగల సమర్థులు అవసరమని మంత్రి శ్రీ ఓబులరెడ్డి ఆంధ్ర వాణిజ్య మండలి శ్రీ టి. ఎం. ఎ. పాయి గౌరవార్థం చేసిన సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

శ్రీ పాయి "కెవరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్" మే నేజింగ డైరెక్టరు.

పారశక్తి ప్రయోగాలు

విరివిగా జరిపించాలని

శ్రీ తాతా అభిప్రాయం

బెంగుళూరు, మార్చి 24: సౌరశక్తి విషయమై ప్రాతిపదిక ప్రయోజనాలను ఉపయోగాల ప్రయోజనాలను భారతి వైజ్ఞానిక కేంద్రం హైదరాబాదు జరిపించాలని ఆ కేంద్రానికి సలహాదారు శ్రీ జె.ఆర్. డి. తాతా అన్నారు. ఆయన యింకా ఇట్లా చెప్పారు: "సౌరశక్తి పరిశోధనలు చెయ్యడానికి యీ కేంద్రానికి అపూర్వావకాశాలున్నవని నా అభిప్రాయం. భౌగోళిక, వాతావరణ, ఆర్థికాది అనుకూల పరిస్థితులు యీ పరిశోధనలకు భారతదేశంలో ఉన్నంతగా [illegible] లేవు. ఇంధన వస్తువుగా సౌరశక్తిని మన దేశంలో వినియోగించడానికి చాలా అవకాశాలున్నవి."

"సౌరశక్తి ఉపయోగ ప్రయోజనాలను శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు చాలాకాలంకిందటనే గమనించినా యీవిషయమై అంతగా కృషిజరిగినట్టు కనిపించదు. సూర్యరశ్మితో పనిచేసే పంపట్లు, వంటవండే పాత్రలవంటివి కొన్ని పలుదేశాల్లో అప్పుడప్పుడు వచ్చినా విరివిగా అవి వాడకంలోకి రాలేదు."

"అయితే మున్ముందు సౌరశక్తి అణుశక్తుల సమన్వయం ఎట్లా ఉండబోతున్నదీ ఇప్పుడే చెప్పటం కష్టం. ఏమైనా ఇవి రెండూ పోటీపడే అవకాశం అంతగా కనిపించదు. విద్యుచ్ఛక్తిగా అణుశక్తి పెద్ద పెద్దపనులకు వినియోగించి, గృహోపకరణాలకు సౌరశక్తిని వినియోగించవచ్చు."

"జల విద్యుచ్ఛక్తి, అణు విద్యుచ్ఛక్తి, అందుబాటులో లేని ప్రాంతాలకు సౌరశక్తి చక్కగా ఉపయోగపడగలదు. మనదేశంలో సే అటువంటి ప్రాంతాలు చాలా ఉన్నవి. ఈ రెంటినీ బాగా అభివృద్ధిచేస్తే మన దేశంలో పరిశ్రమలు బాగా అభివృద్ధిపొంది ప్రజల ఆర్థిక స్థితిగతులు బాగుపడే అవకాశాలు అనన్యంగా కలవు."

నాటకోత్సవం

కలకత్తా, మార్చి 25: స్థానిక హుమాయున్ థియేటర్, కలకత్తా థియేటర్ అనే సంయుక్త ఆధ్వర్యాన జరుగుతున్న జాతీయ నాటకోత్సవంలో, కలకత్తా ప్రభుత్వం ఉద్దేశించినట్లయితే ఆంధ్ర సంఘం, శ్రీ దండిమెడ వరద నివారణవల్ల లాభం పొందే కంకటసుబ్బారావు రచించిన 'జేలల నుంచి అభివృద్ధి పన్ను వసూలుచేయడం' (భర్జీ రాజ్యపతనం) నాటకాన్ని ప్రదర్శించారు. గత ఆదివారం ఉదయం న్యూ ఎంపైర్ థియేటర్‌లో జరిగిన ఈ ప్రదర్శనానికి, ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రభృతులు హాజరయ్యారు.

ప్రదర్శనానంతరం, శ్రీ ప్రకాశం ప్రెసిడెన్స్, ఈ నాటకం లో అల్లాడ్దీన్ పాత్రి నిర్వహించిన శ్రీ వేదాంతం సుబ్రహ్మణ్యంకు సువర్ణ పతకం, నటులుగా నటించిన శ్రీమతి పార్వతి కుమారి దేవికి రజతపతకాన్ని ఇచ్చిగౌరవించారు.

నాటక రచయిత శ్రీ సుబ్బారావు నాటక ప్రదర్శన విధానాన్ని, నటీనటుల ప్రతిభను ప్రశంసించారు. యీ సందర్భంలో విలేఖరులతో మాట్లాడుతూ ఈ నాటకాన్ని, ఆంధ్రదేశంలో బృందాలు మొత్తం 1000 సార్లు ప్రదర్శించారని శ్రీ సుబ్బారావు తెలియచేశారు. (స్వ. వి)

కాంగ్రెసుకు ఎదురు తిరిగినవారు మంత్రివర్గంలో ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గంలో ఉండవచ్చునా

స్వతంత్రులు చేరుతామంటే అభ్యంతరం ఎందుకని ప్రశ్న

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

కర్నూలు, మార్చి 25: శాసనసభలో ఉన్న స్వతంత్ర సభ్యులు పలువురు తమను కాంగ్రెసుపక్షంలో చేర్చుకోవలసినదిగా కాంగ్రెసుపక్ష నాయకుని అభ్యర్థించారు. కాని వీరిలో అనేకులు ఎన్నికలలో కాంగ్రెసును ఎదిరించినవారు కాబట్టి, వీరిని చేర్చుకొనడం కూడదని దాదాపు 80 మంది కాంగ్రెసు శాసన సభ్యులు నాయకునికి అభ్యంతరం తెలియజేశారు.

అయితే తాము కాంగ్రెసును ఎదిరించినా, కొందరు ప్రముఖ కాంగ్రెసువాదుల సహాయంతోనే గెలిచినామని, అలాటి ప్రముఖులు మంత్రి వర్గంలోనూ, ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గంలోనూ ఉండగా, తాము కాంగ్రెసు పక్షంలో చేరడానికి అభ్యంతరం ఎందుకు ఉండాలని స్వతంత్ర సభ్యులు అంటున్నారు.

స్వతంత్రులను కాంగ్రెసు పక్షంలో చేర్చుకొనడానికి కాంగ్రెసు పక్ష సమావేశం జరగాలి. ప్రస్తుతం సమావేశం వద్దని, తాము ఢిల్లీకి రైతుల గొడ్డిలో పాల్గొనే నిమిత్తం పోతున్నామని చాలామంది కాంగ్రెసుసభ్యులు నాయకునికి తెలియజేశారు.

విశాలాంధ్ర శాసన సభా నాయకుని ఎన్నికను దృష్టిలో ఉంచుకొని కొందరు ప్రముఖులు స్వతంత్రులను పురికొల్పుతున్నట్లు తెలుస్తున్నది. ఇలా జరగకుండా ఉన్నట్లుంటే, వీరి చేరికకు అభ్యంతరాలు ఉండజేసికొనని కొందరు చెప్తున్నారు.

నిన్న ఆదోనికి ఉప ముఖ్య మంత్రి, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు వెళ్ళి కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకొని విశాలాంధ్ర శాసనసభ నాయకత్వం విషయమై మాట్లాడారని తెలుస్తున్నది. కొందరు స్వతంత్రులు కాంగ్రెసులో చేరాలనే వాంఛ ప్రకటించడం, యీ ప్రయత్నాల్లో ఒక భాగంగా కనపడుతున్నది.

బ్రిటిష్ గయానా రాజకీయాలు

సామ్రాజ్యవాదుల పైచేయి

జార్జిటౌన్, మార్చి 24: రెండుగా చీలిపోయిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ రెండు మహాసభలు జరపటానికి సిద్ధం అవుతున్న సందర్భంలో అల్లర్లు జరక్కుండా చూడడానికిపోలీసు బలాన్ని సన్నద్ధం చేస్తున్నారు.

ఇందులో ఒక పార్టీ నాయకుడైన శ్రీ ఎల్. ఎఫ్. ఎస్. బర్న్హామ్, జార్జిటౌన్‌లో మహాసభను జరుపుకుంటున్నారు. శ్రీ చెడీజగన్ ఇక్కడికి 65 మైళ్ళ దూరంలో వున్న అమ్‌స్టర్ డాంలో జరుపుకుంటున్నారు.

ఇక బ్రిటిష్ అధికారులు రెండు సభలవారినీ ఊరగింపులను లేవదీయవద్దని శాసించారు.

పాకిస్తాన్‌కు రష్యాసహాయం

కరాచీలో చర్చలు

తమకు ఎవ్వరితో తగాదా ఇష్టం లేదట

కరాచీ, మార్చి 24: రష్యా పాకిస్తాన్‌కు గూడా భారత దేశానికి బిలాయ్‌లో కట్టి ఇస్తున్నట్లు ఒక ఉక్కు ఫ్యాక్టరీని కట్టి ఇస్తామని సూచనలు చేసినదని పాక్ రేడియో ప్రకటించింది.

పాక్ ఐస్లామిక గణతంత్ర రాజ్యస్థాపనోత్సవ సందర్భంలో మాస్కోలో పాక్ రాయబారి చేసిన విందులో మాటలాడుతూ రష్యా విదేశాంగ మంత్రి ఈ సూచనను చేశారట.

ఇవ్వాళ పాక్ విదేశాంగ మంత్రి రష్యా ప్రథమ ఉప ప్రధానమంత్రి శ్రీ మికోయాన్‌తో మంతనాలు సాగించారు. పాకిస్తాన్‌తో సవ్యమైన స్నేహాను బంధాలను సాధించుకోడానికి రష్యా ప్రయత్నం చేస్తుందని శ్రీ మికోయాన్ తెలిపారట అన్నటు విదేశాంగ మంత్రి తెలియజేస్తున్నారు. యీ రెండు దేశాలమధ్య వున్న అనుమానాలు తొలగించడానికి సత్వరం కృషి జరగవలసి వున్నదని శ్రీ మికోయాన్ అంగీకరించినట్లుగూడా ఈయన తెలియచెబుతున్నారు. తాను శ్రీ మికోయాన్‌కు మనిలాసంధి లక్ష్యాలను వివరించానని, ఆసంధి ఎవరినీ దాడి చేయరాదని చెప్పానని, అట్లా తాముచేసిన సర్వరక్షణ కూటములలోకూడా ఎవరికి వ్యతిరేకంగా ఏర్పడ్డవి కావని వివరించానని అన్నారు.

ఈ సమాలోచనలలో పాక్ ప్రధాన మంత్రి చౌధరి మహమ్మదాలీ, విదేశాంగమంత్రి మిరాజ్ అహ్మద్ దారీ, వ్యాపారమంత్రి ఇబ్రహీం రహీముల్లా ప్రభృతులు పాల్గొన్నారు. పాకిస్తాన్‌కైతే రష్యాతో స్నేహసౌభావాలను పెంచుకోవాలనే వుందిటగాని, టర్కీతోను, పశ్చిమ రాజ్యాలతోను తన సహవాసం ఇందువల్ల చెడిపోయినే అటువంటి స్నేహాన్ని పెంచుకోవడం ఇష్టంలేదని రాజకీయ వర్గాలు అంటున్నారు.

మొరాకో చర్చలు

పారిస్, మార్చి 25: మొరాకోలో అల్లర్లు సద్దుబాటై, పరిస్థితి అతి శాంతంగా వుంటున్నందువల్ల ఫ్రాంకో-మొరాకో సమాలోచనలు [illegible] జరుగవచ్చునని అభిజ్ఞులు అంటున్నారు.

ఇప్పుడు అల్జీరియాలో గూడా పరిస్థితి కొంత సవ్యంగా నే వున్నట్లు తెలుస్తున్నది.

భయంపల్ల పాకిస్తాన్ దాడులు చేస్తున్నది

ఆచార్య భావే అభిప్రాయం

ఆదోని, మార్చి 25: పాక్ భారత సరిహద్దులలో సంఘర్షణలకు, పాకిస్తాన్ భయమే కారణమని ఆచార్య భావే అన్నారు. ఈ భయం పోగొట్టడానికి, భారతప్రభుత్వం రక్షణ బలాలకు పూర్తిగా ఉద్వాసన చెప్పకపోయినా, కనీసం సగానికి సగం తగ్గించివేయడం మంచిదని ఒక సూచన చేశారు.

అయితే ఈ సలహా పాటించడానికి మన ప్రధానమంత్రి సిద్ధపడతారా? ఆయన ఒప్పుకున్నా దేశము సమ్మతిస్తుందా? ప్రజలు హర్షిస్తారా?" అని శ్రీ భావే సందేహం వెలిబుచ్చారు.

బహుశా ఈ సలహా వింటే, నేను ఐదు శతాబ్దాలక్రితమో, లేకపోతే ఐదు వందల ఏళ్ళ తరవాతో ఉండవలసిన వాణ్ని అంటారేమో అని ఆయన అన్నారు.

నిన్న సాయంత్రం ప్రార్థన సమావేశంలో పాక్ భారత సరిహద్దు సంఘర్షణల విషయం ప్రస్తావిస్తూ ఆయన ఈ సూచన చేశారు. ఈ వ్యవహారం పైనా పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం పైనా లోక సభలో ప్రభుత్వం చేసిన ప్రకటనలు పరిశీలించగా, పైకి కంగారూడా ఈ సవాలును ఎదుర్కొనడానికి భారతదేశం వెనకాడదని తేలిందన్నారు. ఈ వైఖరి మంచిదా అన్న సంగతి ఆలోచించుకోవాలని ఆయన అన్నారు.

"పాకిస్తాన్ భారతదేశం బలంచూసి భయపడుతున్నదని నిశ్చయం అవుతోంది. అందువల్ల, ఆ భయం ఏదో పోగొట్టడానికి పూనుకొని, మన రక్షణ ఖర్చు తగ్గించడానికి వీలుండదా?" అని శ్రీ భావే సూచించారు.

దేశంలో అల్లర్లు జరిగినపుడు గూడా సైనిక బలాన్ని, పోలీసులను నియోగించే పద్ధతి పోవాలని శ్రీ భావే చెప్పారు.

"దేశంలో 'గూండా శక్తుల' కన్న శాంతికాముక ప్రజలే అత్యధిక సంఖ్యాకులు. శాంతిని కోరే వారంతా సకాలంలో, సవ్యంగా సంఘటితులై నిలచి పనిచేస్తే, గూండా శక్తులు తలయెత్తడానికి వీలెలా కలుగుతుంది?" అని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయ శిక్షణలక్ష్యం

మద్రాసులో గోష్ఠి

మద్రాసు, మార్చి 24: కళాశాలలు ఉన్నతపాఠశాలలో నేర్పగల జ్ఞానం కంటే ఎంతో ఎక్కువ జ్ఞానవంతులైన మంచి పౌరులను తయారుచెయ్యడమే విశ్వవిద్యాలయ విద్యాలక్ష్యమని "విశ్వవిద్యాలయాల్లో విద్య" అనే విషయమై ఇక్కడ రెండు రోజులు జరుగనున్న గోష్ఠిని ప్రారంభించుతూ మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టరు ఎ. లక్ష్మణస్వామిముదల్యార్ నేడు అన్నారు.

అమెరికా సమాచారశాఖ కార్యాలయంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు డబ్ల్యు. హోజెక్ ధర్మసంస్థ, అమెరికా సమాచారశాఖ సమిష్టి ఆధ్వర్యాన యీ గోష్ఠి జరుగుతున్నది.

పాశ్చాత్య విజ్ఞానం, భారతీయ సంస్కృతులను నిష్పాక్షికంగా పరిశీలించి సమన్వయం చేయవలసిన అవసరాన్ని యేల్ విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ జె. ఎడ్వర్డ్లుడిర్క్స్ వివరించారు. సుమారు 20 మంది ప్రతినిధులు గోష్ఠిలో పాల్గొంటున్నారు. "విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు" సంఘ కార్యదర్శి నంద్రెక్ దేవేక్ సభికులకు స్వాగతం చెప్పారు. ఎమ్. కె. మణ్ముఖం అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. నరసింహన్ వందన సమర్పణ చేశారు.

కాళిదాసు

[శ్రీ అంబటిపూడి వెంకటరత్నం]

ఏర్యవలన వినయము సిద్ధించవలయును. విద్యఅనగా ఏమి? బ్రహ్మవిద్యయే విద్యయొక్క పరమార్థము. అట్టివిద్యను కాళిదాసు సాధించినాడు. పృథివ్యాది భూతముల రహస్యము లవలోకించి, జ్యోతిర్గోళముల చలనము నవగతమొనర్చుకొని, మనుష్యజాతి యొక్క భావ్యసౌందర్యమును ప్రకృతిసౌందర్యములో మిన్నగా గ్రహించి అంతస్సౌందర్యమును చర్చించి నిశ్చయించి, ప్రకృతి పురుషుల ఐక్యతలో వెలుగు మహాసౌందర్యమున ముగ్ధుడై ఆత్మదర్శనమును పాత్రోత్కరింపజేసుకొని పలికిన కవి కాళిదాసు. ఆ సుధురహృదయుడు ఆ మృదువచస్కుడు ఆబ్రహ్మవిద్యావిధి యొక్క శక్తిని గమనించిగుండె లవియును. అట్టి కాళిదాసు వినయమును వినిన కన్నీరు వచ్చును. వెంటనే ఆఆత్మవిశ్వాసము ఆ ధీరత్వము భీతిగొల్పును.

'నల్మీకాగ్రాత్ ప్రభవతి ధనుఃఖండ మాఖండలస్య' అను వాక్యమున ప్రకృతిశాస్త్రరహస్య మున్నదని గమనించుచున్నారు. 'చిత్రాచంద్రమసౌరివ' వంటి ఉపమానములలో జ్యోతిశ్శోళ పరిశీలనము వ్యక్తమగుచున్నది. 'పద్మసంవాదినీ: కళాః' మొదలయిన తావుల సంగీతశాస్త్ర పరిచయము చెల్లడియగును. ప్రకృతిసౌందర్యవిషయమును గమనించితేనే ఆయన ఉపమానములన్నియు తిదర్థప్రతిపాదకములే. అయన కవిత్వమంతయు ప్రకృతి చిత్రణమే అనవచ్చును. వనములలోని చెట్లు, తీగలు, వల్లెలు పులులు మొదలయినవి, పట్టణములలోని గుట్టములు సౌధములు రాజాస్థానములు రాజుల చేష్టలు నాగరుల లీలలు, మునుల వృత్తులు ఆశ్రమములు అన్నిటిని నిశితముగ జూచిన ఆ మనస్సు, మధురముగ చిత్రించిన ఆ నాళ్కు అనన్యదుర్లభములు. ఈ అన్నింటిలో ధర్మప్రతిష్ఠాపనమునకై పడిన ఆవేదన ఎంతజాగ్రత్తకలదో ముఖ్యముగ గుర్తింపదగినది. రఘువంశపు రాజులను వర్ణించుచున్నాడు. 'శిశవేఽభ్యస్తవిద్యానాం యౌవనే విషయైషిణాం' మొదలయినది చెప్పి ఆ విషయాభిలాషకూడ 'ధర్మాదవిరుద్ధో కామోఽస్మి?' అను గీతావాక్యముతోడను 'ప్రజానాంతు మా వ్యవక్షేత్సీః' అను శ్రుతివాక్యముతోడనుసమన్వయమొందుటకు 'ప్రజాయై గృహమేధినాం' అని పల్కిన కాళిదాసు పల్కులలో తెలుపవలయును. 'వికృత జఘనాంకో విహాతుం సమర్థః' అను వాక్యములో కాళిదాసుని అపార్థము చేసుకొనవారున్నారు. ఆ ఘట్టమున మానవసైజమును జూపుటయు, మేఘుని ప్రయాణోన్ముఖునిచేయుటయు ఆవశ్యక మగుటంజేసి పురికొల్పినాడు. సందర్భమును వీడి ఇతమ స్వయము చేయుట తగదు. ఇంకను గమనించితిమేని 'విహాతుం కః సమర్థః' అను ప్రశ్నకు 'న కోఽపి సమర్థః' అను సమాధాన మొకటి, లోతునకు పొందు. 'జ్ఞానీ ఏవ సమర్థః' అను నర్థము స్ఫురించును. ఇట్లర్థముచేసికొనవలసిన తావులు సామాన్యములు కావు. అందులకే 'తం సన్తః శ్రోతు మర్హన్తి సద సద్వ్యక్తిహేతవః' అని ప్రతిజ్ఞ చేసినాడు. 'నాయనలారా! తప్పుగా అర్థములు చేసికొని నా కవిత్వమును నిందించకుడు, మంచి చెడ్డల గుర్తించగల పండితులే నా కవిత్వమును వినుడు' అనినాడు. ఇందులో గూడ వచ్చుచున్న అంతరార్థమును గమనింపుడు. పండితులు కానివారు నా కవిత్వమును వినుటకు 'న అర్హంతి' అని గుద్ది చెప్పినట్లయినది. ఏమా ధీరత్వము! ఎవడో తెలియనివాడు లోతులకు పోలేనివాడు ఒక కుంటికూత కూయును. దానిని మూఢులు తప్పుపట్టి తిరిగిలించుకొని ఇల్లడిచేయును. అందులకే 'మూఢః పరప్రత్యయ నేయబుద్ధిః' అని నాడు. 'అయిన నను నాకు భయము లేదు. పండితులున్నారు. వారు మంచి చెడుగులు స్వయముగా పరిశీలింప గలవారు. అట్టివారు చూచిన నా కవిత్వము నుతప్పక కీర్తింతురు. మూఢులెందరేమన్నను విలువలేదు. పండితుడొక్కమాట అనినచో, అది అతిశయ పరీక్షించి అనును. మంచిని మంచిగా చెప్పును. ఆమాట మిక్కిలి విలువగలది. అది నా వైపుండునని నాకు విశ్వాసమున్నది.' ఇట్టి అభిప్రాయము మనకు 'పన్నః పరీక్ష్యాన్యతర దృజన్తే' అను వాక్యములో స్ఫురించును. అట్టి పండితులను దృష్టిలో నుంచుకొని, వారిముందు తాను కూర్చుండి వ్రాయుచున్నట్లు కవిత్వమును వ్రాసినాడు. కనుకనే అనివయమును గమనింపుడు.

మందఃకవియశః ప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతామ్ | ప్రాంశు లభ్యే ఫలే లోభా దుద్బాహు రివ వామనః' ఎవరితో పలుకుచున్నాడు? పండిత కవియైనట్టి విమర్శకశిరోమణియగు పెద్దన భావించి ఆయనను దేశినిగా దలచి తాను శిష్యరూపమున నిలచి 'స్వామీ! కించిజ్జడను, కవియను కీర్తిని పొందుకోర్కెకలవాడనై, ఎత్తియినవా డందు కొనదిగిన చెట్టుపండును పొట్టివాడు పొంద యత్నించినట్లున్నది నా యత్నము. పగుబాటు నొందిగలను' అనుచున్నాడు. కాని- ఇటగూడ 'కవి' శబ్దమునకు మనము సుళువుగా వాడుకవి శబ్దార్థమును మాత్రమే చెప్పుకొని ఊరకుండరాదని నా భావము. 'కవిం పురాణ మనుశాసితారం' అను గీతావాక్యమున కవి శబ్దమునకు సర్వజ్ఞుడు అని అర్థము. "అహం బ్రహ్మాఽస్మి— అనుభావమును నేను పొందుచున్నాను: ప్రకృతిని పరిశీలించితిని. దాని సర్వవైభవమును గమనించితిని. జడప్రకృతిలోని సౌందర్యము నాకు తృప్తికూర్చలేదు. చైతన్యయుక్తమైన ప్రకృతియే అర్థవంతము. ఆ రహస్యమును తడవి ఆత్మస్వరూపుడైన నాకును పరమాత్మకును భేదములేదని అవగతమొనర్చుకొనుచున్నాను. నేను ప్రకృతితోకూడిన పరమాత్మ నను భావము నొందుచు సర్వజ్ఞత్వప్రదమున కెగయుచుండు వేళకలుగు అనుభూతిలో ఈ వాక్కు ఆవిర్భవించుచున్నది. చెప్పుచున్నాను. కాని కొందరు 'ఈతడు సర్వజ్ఞుడుగా చెప్పుకొనుచున్నాడు. ఏమా ఇంత గర్వము?' అని తెలియక అపహసింతురని నాకు తెలియును' అను భావముతో చుచున్నది. 'మందః కవి యశః ప్రార్థీ' అను దానిని విచారించుడు. 'మందః-నేను మొదట కించిజ్జడను. తరువాతవాలో కొంతబయలుదేరినది. ప్రబలమైనదా కొంత. ఆనావాంధ్ర ఆపరానిదైనది. సర్వజ్ఞుడను కావలయునని కోరితిని, యత్నించితిని. నాలోని జిజ్ఞాస యొక్క దార్ఢ్యతచే కవి యశస్సును పొందగోరితిని. (యశస్ శబ్దమునకు సౌందర్యము వైభవము అను అర్థములున్నవి. సర్వజ్ఞుని యొక్క వైభవము నందగోరితిని.' అని ఈ తీరున ఆలోచించుడు. ఇట్టి భావములేవనుట యెట్లు? ఆ కవి శబ్ద మంతఆత్మ కలది. కావుంతలములోని నాందీశ్లోకమును గమనించుడు.

'యా సృష్టిః స్రష్టురాద్యా వహతి విధిహుతం యా హవిర్యా చ హోత్రీ | యే ద్వే కాలం విధత్తః శ్రుతి విషయ గుణా యా స్థితా వ్యాప్య విశ్వం | యా మాహుః సర్వబీజ ప్రకృతి రితి యయా ప్రాణినః ప్రాణవన్తః | ప్రత్యక్షాభిః ప్రపన్నః తనుభి రవతు వస్తాభి రష్టాభి రీశః.'

'పృథివ్యాది అష్టమూర్తులలో ప్రత్యక్షమగుచున్న ఈ శుడు మిమ్ము రక్షించుగాక!' అని ఆశీస్సు. సృష్టియొక్క ఆదికాలమునుండి రాని ఆవిష్కారము పరామృష్టము. అందునుండి నిబిడీకృతుడై భాసించు ఈశుడు స్పృశింపబడినవాడు. కాళిదాస కవినామక - ఈశుడా? ఆయన కవిత్వము అంతయు ప్రకృతి, అందు ఈశుడు ప్రత్యక్షము. రఘువంశమునాడు 'వందే పార్వతీ పరమేశ్వరౌ వాగర్థావివ సంపృక్తౌ' అని నాడు. నాడు జిజ్ఞాస దృఢముగా నున్నది. "కవి యశః ప్రార్థి" కావునే "ప్రతి బధ్నాతి హి శ్రేయః పూజ్యపూజావ్యతిక్రమః" వంటి వినయములో నుండినాడు. కాని, శాకుంతలము నాడు "అవతు వః ఈశః" 'మిమ్ములను ఈశుడు రక్షించుగాక!' అనుచున్నాడు. మఱియొక విశేషము: 'ప్రకృతిం పురుషం చైవ విద్ధ్య నాదీ ఉభావపి' వంటి భావములో పరమాన ప్రతిపత్తి భాసించినది. కాని శాకుంతల రచనావేళకు 'ఈశః' ఒక్కడయినాడు. 'అదోఽహ సగుణో...శబ్దార్థా కావ్యమ్' అను నిర్వచనము అప్రధానమై 'రమణీయార్థ ప్రతి....శబ్దః... కావ్యమ్' అను నిర్వచనము వచ్చినట్లు ఇక్కడ గూడ ప్రకృతిలో ప్రత్యక్షమైన ఈశు డొక్కడు నిల్చినాడు. ఎందువలన? జిజ్ఞాస ఫలించినది. జ్ఞానము సార్థకత నొందినది. ఈశునకు తనకును భేదము లేదు. తనకు ఆశీస్సులక్కఱలేదు. లోకమునే దీవించుచున్నాడు. అవాంతరేదు. ఈశుడే ఉన్నాడు. తానేమైనాడు? ఈశుడైనాడు. రఘువంశవేళ తాను నాడు, కావునే 'అవామ్ వస్తే' అనుట సంభవించినది. 'గమిష్యామి అపహాస్యతామ్' అను భీతియు అందువలనే. కాని, 'ఏవిభేతి కదాచన' అనుస్థితి అబ్బి, సర్వత్ర వ్యాపించి ప్రకృతిలో ప్రత్యక్షమగుచున్న ఈశుడు తానై జగత్తును దీవించిన కాళిదాసు తన జీవితమునే, జగజ్జీవితమునే శాకుంతలములో చిత్రించి నట్లున్నది. ప్రకృతిలో ఈ శుడు ప్రత్యక్షమగుకున్న 'అవాఘ్రాతం పుష్పం' వంటి సౌందర్యము స్ఫురించు నా? అట్టి దానినే తపోవిఘ్నాతకముగా కేసి 'వసనే పరిధూసరే వసానా — శుద్ధశీలా—' అను రూపమున జూపి ఆమె హృదయములో ప్రకాశించిన దుష్యంతుని ప్రత్యక్షము జేయించి, ఏకత్వమున 'న చేదేవమగ్ర ఆసీ దేకమేవ' అను ఆమ్నాయార్థమును వ్యంగ్యముగ శాంతిలో ప్రదర్శించిన కాళిదాసుని చూచినచో, సమర్థుడైన కవిరాజు ప్రతిపదములో ప్రతి అక్షరములో సార్థకత ఉండునని తోచును. 'వసనే పరిధూసరే వసానా' అనుతోటగూడ 'వాసాంసి జీర్ణాని యథావిహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి' అను గీతాభావము వనుసరించి, వసనము అనినప్పుడు శరీరము అను నర్థమును, 'శుద్ధశీలా' అనుదానివలన శుద్ధచైతన్యమును స్ఫురింపజేయుచున్నాడా అనిపించును. శరీరము ప్రధానముకాదు ఆత్మ ప్రధానమనియు, వస్త్రయుగ ప్రధానము కాదు శీలము ముఖ్యమనియు, అట్టి శీలమే నిజమైన తేజస్సు నొసగునని యయ ధ్వనించును.

ఈ రీతి భావములు తోచుటవలన ఆయన ఉపయోగించు కవితాత్మగల శబ్దములు కారణము. అట్టి అర్థస్ఫురణము జేయు శబ్దము లేరుకొని ప్రయోగించుటలోనవే యుగములు జరుగుచున్నను కాళిదాసుని కవితావైభవము నవ్యముగ భాసించుచు అప్రతిమమై నిలచినది.

శాసనసభ ప్రవచనాలు...

కర్నూలు, మార్చి 25: "ప్రభుత్వానికి సుగతనం ఉం టే రాష్ట్రాన్ని ఆంధ్రరాష్ట్రంలో కలపాలి."

—శ్రీ ఎన్.పి. చెంగల్రాయనాయుడు.

"శ్రీ చెంగల్రాయ నాయుడుగారికి ఉన్నంత మగతన మాకు లేదు?"

—శ్రీ [illegible] వెంకటరావు.

* * *

"అతుకుల బొంతప్రభుత్వాన్ని తీసివేయడానికి ప్రభుత్వం ఉద్యోగుల్ని యత్నించేయలేదని అనుకుంటాను."

—శ్రీ కళా వెంకటరావు.

"ప్రభుత్వ స్థానాలలో కూర్చోవడమనే పెద్దఆశ మేము పెట్టుకోలేదు."

—శ్రీ సుందరం.

మంత్రుల కార్యక్రమం

కర్నూలు, మార్చి 25: మంత్రి శ్రీ కళా వెంకట్రావు యీ నెల 27 న బెజవాడకు బయలుదేరుతారు. మరునాడు ఉదయం ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. 29 సాయింత్రం వాల్తేరుకు వెళ్లుతారు. 31 న గరివిడివల్లి క్షేత్రోత్సవానికి ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి రాత్రికి తిరిగివస్తారు.

రెవిన్యూమంత్రి శ్రీ చంద్రమౌళి యీ నెల 29 బ

రాయచూరు జిల్లాలో కలరా

హైదరాబాదు, మార్చి 23: రాయచూరుజిల్లాలో గత 15 రోజులలో 90 మంది కలరా వ్యాధితో మరణించారని తెలిసింది. గత 4 రోజులనుంచి పరిస్థితి బాగుపడింది. 60 నేల మందికి వ్యాధినిరోధక ఇంజెక్షనులు చేశారు.

ఒక్క సారి

మార్గో సబ్బును వాడండి; ఎప్పుడూదాన్నే కోరుతారు

మార్గో సబ్బు-ఆహా! కుటుంబానికి ఆదర్శమైనది. ప్రబలంగా శుభ్రపరచే వేపనూనె చర్మానికి ఆరోగ్యము, మార్దవములతో బాటు దేహచ్ఛాయను కలిగించును. దీర్ఘకాలం శరీరాన్ని పట్టుకుని ఉండే ఆహ్లాదకరమగు పరిమళమును పిన్నలు పెద్దలు ఆమోదిస్తారు.

మార్గో సబ్బు

కలకత్తా కెమికల్ తయారీ.

CCX-3 TG

హెడ్ ఆఫీసు: 35, వండితీయ రోడ్డు, కలకత్తా-29. దక్షిణభారతశాఖ: 6/149, బ్రాడ్వే, మద్రాసు1

JEWEL FITTED WATCHES
AT LESS THAN HALF PRICES
EACH GTD. 10 YEARS

FREE INDIA WATCH Co.
POST BAG No. 6724 CAL. 7.

Printed and Published at Rageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St' Madras-1. Editor S. Sambhu Prasad.



ఒంటిమిట్టలో జరిగిన కడపజిల్లా పంచాయతీల మహాసభకు వచ్చిన ప్రతినిధులు, మంత్రి శ్రీ నాగేశ్వరరావు.



సిద్ధవటం ఉన్నత పాఠశాలలో నూతన భవనానికి డా॥ నాగేశ్వరరావు ఈమధ్య ప్రవేశోత్సవం జరిపారు.

రాజమండ్రి ట్రైనింగ్ కళాశాలలో జరిగిన ఫుట్ బాల్ పోటీలలో గెల్చిన హైదరాబాదు పోలీసు జట్టుకు సత్కారం చేశారు: ఎడమనుంచి—కూర్చున్నవారు—శ్రీ పాట్రిక్, శ్రీ వి. యస్. నారాయణ (కళాశాల వ్యాయామశాల అధిపతి), శ్రీ మోయిన్ (జట్టు నాయకుడు), శ్రీ కె. వి. పున్నయ్య ((ప్రిన్సిపాల్), శ్రీ అజీజ్ (అఖిలభారత జట్టు నాయకుడు), శ్రీ వి. బి. ఆర్. బ్రహ్మానందరావు(కళాశాలజట్టు నాయకుడు), శ్రీ లతీఫ్.

కొత్తగూడెం సి. ఇ. ఆర్. క్లబ్బు నాటక సంఘం ఈమధ్య అల్లూరి సీతారామరాజు నాటకం వేశారు.

జూన్ 30 నాటికి వియత్నాంనుంచి ఫ్రెంచి సైన్య ఉపసంహరణ

ఒప్పందంపై సంతకాలు

సైగాన్, మార్చి 23: దక్షిణ వియత్నాంలో ఉన్న తన సైన్యాలను జూన్ 30 వ తేదీనాటికి ఫ్రాన్స్ ఉపసంహరించుకుంటుంది. దీనికై నిన్న ఉభయ ప్రభుత్వాలకూ ఒప్పందం కుదిరినట్లు గట్టిగా తెలుస్తున్నది.

వియత్నాంలోని నౌకా స్థావరంలో సామగ్రినంతా ఫ్రాన్స్ తీసుకుని వెళ్ళి మడగాస్కర్ దేశానికు వేంగుకు సైనిక నివాసాలను తమ స్థిరాస్తిగా ఉంచుకు వేంగుకూ యీ ఒప్పందం అనుమతిస్తున్నది. ఈ నివాసాలను ఒక వియాసర్ అధ్యక్షుకు ఫ్రాన్స్ వియత్నాంకు ఇస్తుంది.

"ఆసియా పట్ల వైఖరి మారాలి"

పాశ్చాత్యులకు శ్రీ డుల్లెస్ సలహా

వాషింగ్టన్, మార్చి 23: ఆసియా విభిన్న జాతులు, సంస్కృతులపట్ల పాశ్చాత్యులు ఒక నూతన దృక్పథం అలవర్చుకోవలసిన అవసరం ఉందని అమెరికా విదేశాంగమంత్రి విజ్ఞప్తి చేశారు.

పదిఆసియా దేశాలు పర్యటించి వచ్చిన శ్రీ డుల్లెస్ తమ పర్యటనను భవాలను అమెరికనుకు వివరిస్తూ, జాతి సంస్కృతుల విభేదాలను బట్టి గొప్ప కొద్ది అనేది నిర్ణయించరాదని విజ్ఞప్తి చేశారు.

ఆసియావాసులు హృదయపూర్వకంగా శాంతినే వాంఛిస్తున్నారనీ, ఆధునిక యుద్ధాలు ఎలాటి సమస్యలనూ పరిష్కరించజేవని ఆసియా దేశాలు అర్థంచేసుకున్నాయనీ శ్రీడుల్లెస్ చెప్పారు.

విదేశాలకు ఆర్థిక సహాయం ఇవ్వాలని శ్రీ ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదనను ఆమోదించి వలసిందని కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేస్తూ, ఈ సహాయం ఇవ్వకపోతే ఆసియా దేశాలు నిరంకుశాధికారులకు లొంగిపోయే ప్రమాదం ఉందని శ్రీ డుల్లెస్ అన్నారు.

"ఈ సహాయ కార్యక్రమాన్ని అమలు జరిపితే, కాల్పనికేతర మానవ ఫలితాలు సమృద్ధిగా కనపడగలవు" అని శ్రీ డుల్లెస్ అన్నారు.

గోవాను దానంగా ఇవ్వండి

పోర్చుగల్‌కు గాడ్గిగురూజీ లేఖ

బెల్గాం, మార్చి 23: 1210 చదరపు మైళ్ళ గోవా ప్రాంతాన్ని, ఆచార్య వినోబా భావేకు భూదానంగా ఇస్తే, "అహింసా రాజ్యాన్ని స్థాపించి అది ఎలా పనిచేస్తుందో, ప్రత్యక్షముగా ఆయన ప్రపంచానికి చూపించడానికి వీలవుతుంది. కాబట్టి ఆ అవకాశం కల్పించండి" అని వినోబాజీ శిష్యుడు, గాడ్గి గురూజీ పోర్చుగల్ ప్రధాన మంత్రి డా॥ సాలాజారుకు ఉత్తరం వ్రాసినట్లు తెలిసింది.

ఆ లేఖలో "అహింసా రాజ్యం పరిగా లేదని మీకు తోచినట్లయితే-కొంతకాలమైన పిమ్మన-అనగా సుమారు 100 ఏళ్ల అనంతరం, గోవా భూభాగాన్ని మీరు తీసివేసుకొనే మాక్కు ఉంచుకొనే, దానం చేయండి" అని ఆయన వ్రాశారట.

ఏప్రిల్ 18 న గోవాలోకి 20మంది సత్యాగ్రహులతో వెడతానని గురూజీ ప్రకటించారు.

ఢిల్లీలో భూటాన్ ప్రధాని

విదేశాంగశాఖతో సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 23: భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మీదోర్జీ ప్రస్తుతం యిక్కడ భారతప్రభుత్వంతో తన దేశానికి సంబంధించిన ముఖ్యాంశాలను చర్చిస్తున్నారు. భారతవిదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవన్ పిళ్లే వచ్చేఅక్టోబర్‌లో భూటాన్ వెడతారు. భూటాన్‌మహారాజుప్రధాని నెహ్రూని కూడా రమ్మని ఆహ్వానించారు కాని, 1957 వేసంగివరకు ఆయన వెళ్లకపోవచ్చు. భూటాన్‌లో విమానాశ్రయాలు లేవు. అసమస్థలాలమీద దిగగల కూడా విమానాలు భూటాన్‌లో దిగే వీలున్నదేమో పరిశీలించ బడుతున్నది. వీలుఉంటే. ప్రధాని ప్రయాణం స్థిరపడుతుంది.

సుడానుకు జెక్ ఆయుధాల సప్లయి

ఖార్టూం, మార్చి 23: ఆయుధాలు అమ్ముతామని జెకోస్లవేకియా చేసిన ప్రతిపాదనను సుడాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సుడాన్ సాయుధబలాల ఉపసేనాని మేజర్ జనరల్ ఇబ్రహాం అబ్బాస్ నేడిక్కడ విలేకరులకు చెప్పారు. జెకోస్లవేకియా నిష్పక్షంగా ఉన్నదని ఆయన అన్నారు.

పోలండ్‌లో ఈజిప్టు సైనికులకు శిక్షణ

రహస్యంగా ఇస్తున్నారని బ్రిటన్ ఆరోపణ

లండన్, మార్చి 23: పోలండ్ లో ఒక రహస్య సైనిక కేంద్రంలో ఈజిప్టు సైనికులకు రష్యన్ సైనిక నిపుణులు కమ్యూనిస్టు ఆయుధాలను ఎలా ప్రయోగించాలో శిక్షణ ఇస్తున్నారని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం తెలియచేస్తోంది.

కింద తేదీదాదినించీ రెండు వేలమంది ఈజిప్టియన్ సైనికాధికారులకు శిక్షణ ఇస్తున్నారని తెలుపుతున్నారు. ఈ సైనిక కేంద్రం గ్డినియా రేవువద్ద ఉందిట. ప్రతి మూడేసిమాసాలకూ సగంమంది చొప్పున ఈ జిప్టు సైనికాధికారులు స్వదేశంవెళ్ళి మళ్ళీ తిరిగివస్తున్నారు.

ఈ వార్తలనుగురించి లండన్‌లోని ఈజిప్టు రాయబార కార్యాలయం ఎటువంటి వ్యాఖ్యానం చెయ్యలేదు.

ఈ జిప్టుకు కమ్యూనిస్టు దేశాలు వలభై అరవై మిగ్ ఇల్యూషిన్ బాంబర్లు, 200 జెట్ బాంబర్లు అనేకవందల టాంకులు, జలాంతర్గాములు ఇస్తున్నాయని ఇజ్రాయల్ అంచనాలు చెప్పింది.

ఈజిప్టు-ఇతర అరబ్ దేశాలకు కూడా నేమో అనుమానం - కమ్యూనిస్టురాజ్యాలు యుద్ధి పరికరాలు ఇస్తున్నందువల్ల, ఇంతకాలంగా అరబ్, ఇజ్రాయల్ రాజ్యాలమధ్య పాశ్చాత్యుల నిలుపుతూవచ్చిన సమానబలాలు తలక్రిందులై పోయాయని పాశ్చాత్యుల వాదం. దీనివల్ల నే పశ్చిమాసియాలో యుద్ధప్రమాదం ఆసన్నమయిందని ఆరోపిస్తున్నారు.

భారత దేశంలో కమ్యూనిస్టు ఖైదీలు

వాషింగ్టన్, మార్చి 23: భారత దేశంలో ప్రభుత్వం ఖైదు చేసినంత మంది కమ్యూనిస్టులు మరే దేశంలోనూ ఖైదులో [illegible] శ్రీ నెహ్రూ అంతరంగిక [illegible] పరమ [illegible] మంత్రి శ్రీ [illegible] చెప్పినట్లు ఇప్పుడు అధికారికంగా ప్రకటించారు. శ్రీ డుల్లెస్ వ్యాగ్రెసు పరిశీలక సంఘంలో 10 వ తేదీని ప్రసంగిస్తూ, తిరిగి కాంగ్రెస్ సంస్థలు తీసివేసినవి విరోధి అని చెప్పారు.

భారత ప్రభుత్వం అధికారిక వ్యవహారాలలో కమ్యూనిస్టు కూలంగా ఉన్నా, అంతర్రాష్ట్రాలలో ప్రజలవిరోధి అని చెప్పారు.

భారతప్రభుత్వం వైఖరిలో వచ్చేఅవకాశంఏదైనావుంటాలు ప్రశ్నించగా అటువంటి సూచనపడ్డం లేదని శ్రీ డుల్లెస్ చెప్పారు.

రష్యా విధానాలలో మార్పులు గా అమెరికన్ రాయబారులు తిట్టుకోలేకుండా ఉన్నాయి అందువల్ల ప్రచారానికి ఇవం యిస్తే ఎంతో అవసరమవుతుందని చెప్పారు.

శ్రీ మికోయాన్ ఢిల్లీ సందర్శనం

న్యూఢిల్లీ, మార్చి 23: రష్యా ఉపప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ సోమవారం ఉదయం ఢిల్లీలో వాలుతారు. భారతదేశంలో మొత్తం వారంరోజులుంటారు.

ఢిల్లీలో శ్రీ మికోయాన్ ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ఆర్థిక, విద్యా, పారిశ్రామిక మంత్రులతో చర్చలు జరుపుతారు.

రష్యాలో ఇటీవల కమ్యూనిస్టు దృష్టిలో వచ్చిన మార్పులను వ్యక్తి ఆరాధన, సమిష్టి నాయకత్వాలనుగురించీ ప్రత్యేకంగా శ్రీ మికోయాన్ వద్దనే శ్రీ నెహ్రూ సమాచారం తెలుసుకోగలరని ఇక్కడి కొందరు నిపుణులు అనుకుంటున్నారు.

ఈ మార్పులు, శాంతియుత సహజీవన విధానానికి తోడ్పడేవే శ్రీ నెహ్రూ ఇటీవల అభిప్రాయపడ్డారు. ప్రపంచ పరిస్థితిని పరిశీలించి వాస్తవిక దృష్టితో పరిశీలించి అందుకనుగుణంగా రష్యన్లు మార్పులు చేస్తున్నారని శ్రీ నెహ్రూ అభిప్రాయం.

పాకిస్తాన్‌కు జోర్డాన్ ఎగుమతి

యిరియా, మార్చి 23: 1955 ఫిబ్రవరిలో 50094 టన్నుల జోర్డాన్ భారతదేశం పాకిస్తాన్‌కు ఎగుమతి చేసింది. 1956 జనవరిలో 30228 టన్నులు ఎగుమతి చేసింది.

కైరోఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 8 మంది మృతి

కైరో, మార్చి 23: కైరోకు నూరు మైళ్ళ దూరంలో కైరో-అలెగ్జాండ్రియా ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి తిరగబడి 8 మంది మరణించారు.

భారత రష్యాల నౌకా ఒప్పందం

యుగోస్లావియాతో నిర్మాణం ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 23: భారత-సోవియట్ నౌకా ఒప్పందం వచ్చే వారంలో జరుగుతుందనీ, దానిమీద సంతకాలు గూడా జరుగుతాయనీ రవాణామంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి లోక్‌సభలో రవాణాశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ వెల్లడించారు.

ఇటువంటి ఒప్పందంతోనే యుగోస్లావియాతో గూడా మంతనాలు సాగుతున్నాయనీ, అంతేకాక యుగోస్లావియా నౌకా నిర్మాణ కేంద్రాలలో మనం నౌకలను నిర్మించుకోడానికి వీలవుతున్నాయేమో గూడా ఆలోచనలు సాగుతున్నాయనీ గూడా ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

రష్యాతో చేసుకుంటున్న ఒప్పందం వల్ల భారతదేశం రేవులనుంచి, నౌకలు నల్లసముద్రం రేవుల దాకా పోయే వీలు రష్యానౌకలు భారతదేశం రేవులకు వచ్చే వీలు కల్గుతాయి. రష్యా భారతదేశం కలిసి, 12 నౌకలను ఈ దారిన పడిపిస్తాయి. రెండుదేశాల ఓడల బరువు సమంగా వుంటుంది.

టాంకరు పడవల విషయం మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఇలా అన్నారు: భారతదేశానికి ప్రస్తుతం మూడు టాంకర్లన్నా వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ఒక టాంకరును వ్యాపారస్థుల రంగానికి కేటాయించాలని ఆలోచిస్తున్నాము. తిక్కవ, రెండు టాంకర్లు ప్రభుత్వ పరంగా వుంటాయి. వాటిని గూడా త్వరలోనే తెప్పిస్తాము.

దేశంలో వివిధ రవాణాపద్ధతుల మధ్య సంయోజనాన్ని సమకూర్చే నిమిత్తం కేంద్ర రవాణా సంఘాన్ని స్థాపించాలని గూడా తాము నిశ్చయించినట్లు శ్రీ శాస్త్రి చెప్పారు. ఈ సంఘానికి రవాణాశాఖ కార్యదర్శి అధ్యక్షులుగా పనిచేస్తారు.

శ్రీ శాస్త్రి సమాధానం ఇవ్వడం పూర్తి అయిన తర్వాత సభ్యులు పద్దును ఆమోదించారు.

రవాణా మంత్రి ఈ క్రింది అంశాలనుగూడా చెప్పారు: రహదారి, రవాణాశాఖలు యెంతో పరస్పరంతో పని చేస్తున్నాయి. వ్యాపారానికి వీలు వచ్చేట్లు, రక్షణ అవసరాలకు ఉపయోగపడేట్లు విశాఖపట్నంలో కొత్త నిర్మాణం [illegible] యిదే [illegible] ఇండియన్ షిప్పింగ్ కార్పొరేషన్ లాభాలు [illegible] కోసం రూ. 5 కోట్లు రెండో ప్రణాళికలో కేటాయించారు. నౌకా పరిశ్రమలో అనుకున్న ప్రకారం పనిచేసి, నియతకాలంలో పనిని పూర్తి చేయకపోతే ప్రభుత్వమే ఆ పనిని నిర్వహిస్తుంది. నదులలో రవాణాకు పనికి వచ్చేట్లుగా గూడా నౌకలను నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆల్జీరియాలో పరిష్కార ప్రకటన

ఫ్రెంచి ప్రకటన

పారిస్, మార్చి 23: ఆల్జీరియా సమస్యలు ఎవరివి గానీ పరిష్కారగా ఒప్పందేలేదని ఫ్రెంచి విదేశాంగ మంత్రి క్రిస్టియన్ పినో ఫ్రెంచి జాతీయులతో ప్రకటించారు.

మరిత్వానికి సిద్ధమేనని అమెరికా పలు చేసిన ప్రకటనగురించి శ్రీ పినో విభంగా చెప్పారు.

ఈ ప్రధానితో ప్రసంగించినంగ కొన్ని అపోహలు తొలగిపోయాయి శ్రీ పినో అన్నారు. ఈజిప్టు, జాయల్ మధ్య యుద్ధం సంభవించకుండా నివారణ కావడమే తమ అభిమతాలన్నారు. అదే ఉద్దేశంతో వచ్చేనూ సిరియా, లెబనాన్, ఇజ్రాయల్ పటించగలరని తెలియజేశారు.

నెహ్రూ గొప్ప రాజకీయ వేత్త

శ్రీ నెహ్రూ, సర్వదేశాల స్వాతంత్ర్యాన్నిగాంధీ-గొప్పరాజనీతిజ్ఞుడని శ్రీ పినో [illegible] పలుపదారులలోనూ ఆల్జీరియా స్వాతంత్ర్యమున్నందువల్ల మేమెవరో శ్రీ నెహ్రూకు సమస్యలెక్కడించారాట.

శ్రీ పినో, పరిస్థితి కొంత మేలుగానే ఆల్జీరియాలో ఫ్రెంచి అధికారి ఉంటే ముఖ్యమంత్రివర్గానికి నివేదించారని ఫ్రెంచి [illegible] మహమ్మదీయులకు [illegible] పత్రాలు, ప్రభుత్వోద్యోగాలు భూములు లభింప చెయ్యడానికి కొన్ని డిక్రీలను ఫ్రెంచి మంత్రివర్గం ఆమోదించింది.

అక్కడి మహమ్మదీయులు భూములు సులువుగా సేకరించడానికి వీలుగా బ్యాంకులివ్వడానికి నిధులు ఏర్పాటు చేస్తారు.

170 మంది మృతి

కిందటి రెండునెలలలో ఫ్రెంచి సైనికుల చర్యలమూలంగా మొత్తం 170 మంది ఆల్జీరియన్ విప్లవకారులు మరణించారు.

ఆంధ్రలో ఎన్నికలు

ముఖ్య మంత్రి వివరణ

కర్నూలు, మార్చి 24: ఆంధ్రరాష్ట్రములో వెంటనే ఎన్నికలు కావాలని కోరుతూ, వాయిదాల సమావేశములో నిర్ణయించినట్లు ప్రకటించబడిన వార్త వాస్తవ దూరమని ముఖ్య మంత్రి అన్నారు.

ఇవాళ ఉదయము శాసనసభలో ప్రశ్నలు అవగానే, శ్రీలు కు లాపు లక్ష్మణదాసు, "ఆంధ్ర ప్రభుత్వము పార్టీ నాయకులు నిన్న సమావేశమై ఆంధ్రరాష్ట్రములో వెంటనే ఎన్నికలు కావాలని కోరినట్లు పత్రికలలో ప్రకటించారు. అది ఎంతవరకు నిజమో తెలుసుకోవచ్చునా" అని అడిగారు.

అది కొంచెము వాస్తవ దూరముగా ఉన్నదేమో నని ముఖ్య మంత్రి అన్నారు.

శ్రీ నొల్లకోట నరసింహమూర్తి: కొంచెము దూరము అంటే ఎంత?

ముఖ్య మంత్రి: 10 యోజనాల దూరం ఉంటుంది.

పాకిస్తాన్, ఇండోనీషియాలకు అమెరికా బియ్యం

వాషింగ్టన్, మార్చి 22: అమెరికా ప్రభుత్వం తన నిలవలలో నుంచి బియ్యాన్ని పాకిస్తాన్, ఇండోనీషియాలకు సప్లయిచేస్తుందని వ్యవసాయశాఖ ప్రకటించింది. అమెరికా దక్షిణ రాష్ట్రాల్లో బియ్యంపండుతుంది.

రొంపేరు బంజర్ల పంపిణీ సమస్య

28 న సమావేశం

కర్నూలు, మార్చి 24: రొంపేరు బంజర్ల పంపిణీ సమస్యకు పరిష్కార మార్గాలు ఆలోచించే నిమిత్తం, ముఖ్యమంత్రి గోపాలరెడ్డి, 28 వ తేదీ సాయంత్రం సచివాలయంలో అధికార, అనధికారుల సమావేశం యేర్పాటుచేశారు.

రెవన్యూమంత్రి శ్రీ కళ్ళం సుబ్బారావు, రెవన్యూ అధికారులు, రాయలసీమ జిల్లాలకు చెందిన శ్రీ పంకటేశ్వర్లు ప్రముఖ కోటయ్య, ఎం. నాగిరెడ్డి భగవంతిరావు, మొదలైనవారు పాల్గొంటారు.

ఆంధ్ర చేనేతపరీక్షలు

మదరాసు, మార్చి 24: ఆంధ్రరాష్ట్రంలో వచ్చే ఏప్రిల్ 10, 11 తేదీలలో తిరుపతి కేంద్రాలలో చేనేత పరీక్షలు జరుగుతాయని ప్రభుత్వ పరీక్షల నిర్వహణశాఖ కమిషనరు ప్రకటిస్తున్నారు.

1. పుల్లంపేట-లో యం గ్రేడు-యస్. బి. వి. డి. పభ్ హైస్కూల్ పుల్లంపేట.
2. గుంటూరు లోయర్ గ్రేడు-హిందూ కాలేజి హైస్కూలు, గుంటూరు.
3. రాజమండ్రి పేంద్రపురం లోయర్ గ్రేడు ప్రభుత్వ ప్రాథమిక శిక్షణ పాఠశాల రాజమండ్రి పేంద్రపురం.
4. కాకినాడ హైయర్ గ్రేడ్-ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడ.

రష్యా "పంచశీల" ను పాటిస్తుంది

పాకిస్తాన్‌లో శ్రీ మికోయాన్ ప్రకటన

కరాచీ, మార్చి 23: భిన్న సమాజ వ్యవస్థలున్న దేశాలతో కూడా రష్యా పంచశీల సూత్రాలనే పాటించి, అందరి మైత్రి సహకారాలను సాధించగలదని రష్యా ఉపప్రధాని శ్రీ మికోయాన్ పాకిస్తాన్ రిపబ్లిక్ అవతరణోత్సవ సందర్భంలో బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

వివిధ దేశాలమధ్య స్నేహసహకారాలు సాధించడానికి బాండుంగ్ సమావేశం ఆమోదించిన పంచశీలయే వుత్తమ విధానమని శ్రీ మికోయాన్ అన్నారు.

రాజ్యకూటాలు, ముఖ్యంగా సైనిక కూటాలలో ఏవో కొన్ని వర్గాలకు చెందిన రాజ్యాలే చేరతాయి. కాని పంచశీల ప్రాతిపదిక అనియితే అన్ని దేశాల మధ్యా స్థిరశాంతిని స్థాపించవచ్చని శ్రీ మికోయాన్ అన్నారు.

పాకిస్తానుతోనూ, ఇతరదేశాలతోను రష్యా పంచశీల సూత్రాలను అమలు జరపడానికే కృషి చేస్తోందన్నారు.

స్వాతంత్ర్యం కోసం సమిష్టి కృషి చేశాం

భారత ప్రతినిధి శ్రీ మెహర్ చంద్ ఖన్నా మాట్లాడబోయే సరికి సభలో జనం గల్లంతు చేశారు. మాట్లాడవద్దన్నట్లు సైతులు వూపారు. పాక్ ప్రధాని ఆ గల్లంతును సర్దుదామని విఫలుడైనాడు. ముస్లింలీగర్లు సభలోకి వెళ్లి కొంచెం సర్దారు. అప్పుడు శ్రీ ఖన్నా మాట్లాడారు.

"భారతదేశంలోను, పాకిస్తాన్‌లోను గూడా భారతి స్వాతంత్ర్యం కోసం సమిష్టిగా పోరాటం సాగించిన వారు కొంతమంది వున్నారు. వారి సహాయంతో ఈ రెండుదేశాల మధ్య అన్ని సమస్యలు సవ్యంగా పరిష్కారమౌతాయి." అన్నారు.

రొంపేరు బంజర్ల పంపిణీ సమస్య

28 న సమావేశం

కర్నూలు, మార్చి 24: రొంపేరు బంజర్ల పంపిణీ సమస్యకు పరిష్కార మార్గాలు ఆలోచించే నిమిత్తం, ముఖ్యమంత్రి గోపాలరెడ్డి, 28 వ తేదీ సాయంత్రం సచివాలయంలో అధికార, అనధికారుల సమావేశం యేర్పాటుచేశారు.

రెవన్యూమంత్రి శ్రీ కళ్ళం సుబ్బారావు, రెవన్యూ అధికారులు, రాయలసీమ జిల్లాలకు చెందిన శ్రీ పంకటేశ్వర్లు ప్రముఖ కోటయ్య, ఎం. నాగిరెడ్డి భగవంతిరావు, మొదలైనవారు పాల్గొంటారు.